# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శనివారం | 19 ఏప్రిల్ 2025 | ■ 10 పేజీలు





10

## రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

- రైతులకు అన్ని విధాలా అండగా ఉంటాం
- ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్





- గిరిజన ప్రాంతాల్లో భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీ..
- పార్ట్-బిలో శాశ్వత పరిష్కారానికి కృషి
- 15 రోజుల్లో గ్రామాలకు అధికారులు..
- దొరగారి ధరణితో పాతాళానికి రైతులు
- పింక్ చొక్కాల కష్టాలూ తీరుస్తాం..
- మేం ఏం చేసినా ప్రతిపక్షాలు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయి..
- ఇప్పటికైనా మారకుంటే లోక్‌సభ ఫలితాలే పునరావృతమవుతాయి
- భూభారతి సదస్సులో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



# భూభారతితో రైతుల కష్టాలు తీరుస్తాం



7లో

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

కళ్లుండి చూడలేని ప్రతిపక్షాలు పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నాయి. అసెంబ్లీలో ఈ చట్టం ఆమోదం కోసం పెట్టినప్పుడు ఇంగిత జ్ఞానం కూడా లేకుండా అడ్డుకునే ప్రయత్నం చేశాయి. రైతునని చెప్పుకునే నాయకుడు తెచ్చిన చట్టం ద్వారా ప్రజలు ఎంత గోస పడ్డారో ఇంకా వారికి అర్థం కావడం లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన ధరణి చట్టంతో రైతులు అనేక కష్టాలు అనుభవించారని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. రైతుల కష్టాలు తీర్చేందుకే ధరణి స్థానంలో భూభారతి చట్టాన్ని అమలుచేస్తున్నట్లు తెలిపారు. భూభారతి చట్టం అమలులో భాగంగా ఆదిలాబాద్ జిల్లా భోరజ్ మండలం పూసాయి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సుకు రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ‘ ఆ నాడు దొరవారు చేసిన ధరణి చట్టం పేద ప్రజలను, రైతులను పాతాళానికి తొక్కింది. ఇప్పుడు మేం తెస్తున్న భూభారతి చట్టం రైతుకు, భూమికి మధ్య ఉండే బంధాన్ని బలోపేతం చేస్తుంది. గ్రామాలు, గూడేలు, తండాల్లో ఉండే పేదలకు భరోసా, వారి భూములకు భద్రత ఉండేలా ఈ చట్టం తీసుకొస్తున్నాం’ అని వివరించారు. మరో పక్షం రోజుల్లో గ్రామాలకు రెవెన్యూ అధికారులు రాబోతున్నారని మంత్రి పొంగులేటి అన్నారు.

## ఏసీబీకి పట్టుబడ్డ నస్పూర్ ఎస్సై సుగుణాకర్

- అరెస్టు చేసి కరీంనగర్ కోర్టుకు తరలింపు..
- గుప్త నిధుల కేసులో బాధితుడిని ఇబ్బందిపెడుతున్న ఎస్ఐ
- కోర్టు ఆదేశాలను సైతం ధిక్కరించిన వైనం
- వివరాలు వెల్లడించిన ఏసీబీ డీఎస్పీ విజయ్‌కుమార్..



5లో

మంచిర్యాల జిల్లా సీసీసీ నస్పూర్ పోలీసు స్టేషన్‌లో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి ఎస్ఐపై కేసు నమోదు చేసిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఏసీబీ డీఎస్పీ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గుప్త నిధులకు సంబంధించిన వ్యవహారంలో జనవరి 25న నస్పూర్ పోలీసులు కేసు నమోదు ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి కోర్టు సీజ్ చేసిన రూ.2లక్షలు తనకు ఇవ్వాలని బాధితుడు ప్రభంజన్ కోర్టుకు విజ్ఞప్తి చేయగా అతని డబ్బులు ఇవ్వాలంటూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## పని తీరుకు అవార్డు

- ఆస్పిరేషన్ బ్లాక్‌లో పెంబి గ్రామానికి 4వ స్థానం
- రాష్ట్రంలో 2వ స్థానం..
- రూ. కోటి అవార్డు
- గర్వించదగ్గ విషయం
- ప్రజలు, అధికారుల సమష్టి కృషికి నిదర్శనం..
- కలెక్టర్ అభిలాష అభినవ్





10

## దుబాయ్ నుంచి ప్రేమ్‌సాగర్ మృతదేహం తరలింపు

- నేడు స్వదేశానికి రానున్నట్టు కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి
- రాత్రి వరకు స్వగ్రామానికి చేరుకునే అవకాశం
- యుఏఈ అధికారులతో మాట్లాడిన హోం మంత్రి అమిత్ షా

ఇటీవల దుబాయ్‌లో పాకిస్తానీ చేతిలో హత్యకు గురైన ఇద్దరు తెలంగాణ వాసుల మృతదేహాలు శనివారం స్వదేశానికి రానున్నట్టు కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఈ మేరకు భారత ప్రభుత్వానికి యుఏఈ అధికారులు సమాచారమిచ్చినట్టు ఆయన వెల్లడించారు. హోం మంత్రి అమిత్ షా సూచన మేరకు విదే శాంగశాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకున్నారన్నారు.

## మమ్మల్ని టచ్ చేయాలని చూస్తే.. ఊరుకోం



వివరాలు 6లో

- అఘోరీ, వర్షిణి ఆత్మార్పణం..!
- వర్షిణి నేను పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుంటాం జాగ్రత్త..
- ఇక తెలుగు రాష్ట్రాల్లో అడుగుపెట్టం
- జీవితాంతం కేదార్నాథ్ నేలోనే ఉంటాం
- మమ్మల్ని ఎందుకు ట్రోలింగ్ చేస్తున్నారు
- అరెస్టు వార్తలపై స్పందించిన అఘోరీ, వర్షిణి

## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే..



## కొమరం భీంకాలనీలో నివాసముంటున్న

# ఆదివాసీలకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలి

**- ప్రజా ప్రభుత్వంలోనైనా న్యాయం చేయండి**

**- కాలనీలో మౌలిక వసతులు కల్పించండి - రెవెన్యూ మంత్రిని కోరిన తుడుం దెబ్బ నాయకులు**



**ఆదిలాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**

మావల మండలంలోని కొమరం భీమ్ కాలనీలో నివాసముంటున్న ఆదివాసులకు ఇంటి స్థలాలకు పట్టాలు, కరెంటు నీరు, విద్య వైద్యం సౌకర్యాలు కల్పించాలని తుడుం దెబ్బ నాయకులు శుక్రవారం జిల్లాకు వచ్చిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ మాట్లాడుతూ ఏడు దశాబ్దాలు గడిచి పోయినప్పటికీ ఇప్పటికీ ఆదివాసులకు కూడు గూడు గుడ్డ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని అన్నారు. అదిలాబాద్ జిల్లా మావల మండలం కొమరం భీం కాలనీ నుండి చూస్తే జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎస్పీ, ఐటీ టవర్స్, ట్రాన్స్కో కార్యాలయాలకు కరెంటు కనబడు తాయి కానీ ఆదివాసీలకు మాత్రం కరెంటు లేదు రాదు ఆదివాసీలు రాత్రి సమయంలో పాములు తేళ్ళు విష సర్పాల బారిన పడి అనే ఇబ్బందులు ఎదుర్కొంటు కాగడాలు దివిటీలు క్యాండిల్స్ నెగడుతో గ్యాస్ బత్తి కందిలిలతొ ఆదివాసీలు బ్రతుకులు వెలదీస్తు వస్తున్నారన్నారు. తాము ఆదివాసులుగా పుట్టడం నేరమా ఆదివాసీలుగా మేము ఏం నేరం చేసాం మాకు ఎందుకు ఈ శిక్ష ఈ సమాజంలో మేము మనుషులం కాదా ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి కొమరం భీం కాలనీలో నివసిస్తున్న ఆదివాసీలకు ఇంటి స్థలలకు పట్టాలు, నీళ్లు కరెంటు విద్య వైద్య సౌకర్యాలు కల్పించి ఆదివాసిల బ్రతుకులో చీకటినీ పారదోలి ఆదివాసి బ్రతుకులో వెలుగులు నింపాలని కోరారు. అదే విధంగా కొమురం భీమ్ కాలనీలో నివాసం ఉంటున్న ఆదివాసి ప్రజలకు ఇంటిస్థలాలకు పట్టాలు కరెంటు నీళ్లు విద్య వైద్య రోడ్డు రవాణా సౌకర్యాలు కల్పించాలని కోరుతూ గత ఏడాది 2023 అక్టోబర్ 2న గాంధీ జయంతినీ పురస్కరించుకొని అదిలాబాద్ జిల్లా కొమురం భీం కాలుని నుండి హైదరాబాద్ ప్రగతి భవన్ వరకు పాదయాత్రగా వెళుతుండగా ఆర్మూర్లో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి ఆదిలాబాద్‌కు తరలించారని అన్నారు. కూడు గూడు కోసం చరిత్రలో ఎప్పుడు లేని విధంగా కనివేని ఎరుగని రీతిలో ఆదివాసులు వందల మైళ్ళు పిల్ల పాపలతో నడుచుకుంటూ వెళ్లడం జరిగిందన్నారు. అయినా అప్పటి ప్రభుత్వం ఆదివాసీలపై కనికరించలేదు ఆదివాసీల ఉసురు తగిలి బీఆర్ఎస్ ప్రభుత్వం కుప్పకూలిపోయింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మానవత దృక్పథంతో స్పందించి నిరుపేద ఆదివాసులకు ఇంటి పట్టాలు నీళ్లు కరెంటు విద్య వైద్య సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం ఇప్పుడిప్పుడే ఆదివాసీలు అడవిని విడిచి పట్టణ ప్రాంతాలలో పిల్లల చదువుల కోసం వారి భవిష్యత్తు కోసం పట్టణ ప్రాంతాలలో నివాసానికి వస్తున్నారు పట్టణ ప్రాంతాలలో కూలీ పనులు చేసి బతుకు సాగిస్తున్నారు ఇంటి అద్దె కట్టలేని పరిస్థితిలో ఆదివాసీలు ఉన్నారు కొమురం భీం కాలనీలో గుడిసెలు వేసుకొని గత 17 , సంవత్సరాల నుంచి బతుకుతున్నారు భూముల విలువలు పెరగడంతో ఇక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారుల రాజకీయ రెవెన్యూ అధికారుల కన్నుపడి ఆదివాసులకు అన్యాయం చేసే దిశగా కొంతమంది రెవెన్యూ అధికారులతో కలిసి రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొంతమంది రాజకీయ నాయకులు కలిసి ఇక్కడ ఉన్న భూములను నకిలీ పట్టాలు సృష్టించి బినాములు చేసి న్యాయబద్ధంగా ఉండే న్యాయస్థానానికి కూడా తప్పు తోవ పట్టిస్తున్నారన్నారు. మా భవిష్యత్తు కోసం మా పిల్లల భవిష్యత్తు కోసం న్యాయబద్ధంగా రాజ్యాంగబద్ధంగా ప్రభుత్వ భూమిలో నివాసం ఉంటున్నామన్నారు. తమకు న్యాయబద్ధంగా కాలనీలో మౌలిక వసతులతో పాటు ఇళ్లకు పట్టాలు మంజూరు చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేని సుధాకర్ రెడ్డిని కలిసి ఈ సందర్భంగా సమస్యలను తుడుం దెబ్బ నాయకులు వివరించారు.



## వేసవిలో ప్రజల దాహార్తిని

# తీర్చడం అభినందనీయం

### చలి వేంద్రాన్ని ప్రారంభించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**కడెం, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కడెం మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ బొడ్డు గంగన్న ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనియమన్నారు. వేసవిలో ప్రయాణికులు, బాటసారులు దాహంతో ఉంటారని వారి దాహార్తిని తీర్చడం, మానవ సేవయే మాధవ సేవ అని ప్రతి ఒక్కరూ సమాజ హితం కోసం పాటు పడాలని అన్నారు. అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్య క్రమంలో ఖానాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యం, ఖానాపూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దయానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగెల భూషణ్, కడెం మండల అధ్యక్షుడు తుమ్మల మల్లేష్, యూత్ మండల అధ్యక్షుడు రేంకల శ్రీనివాస్, నాయకులు కోల శీను, బొడ్డు గంగన్న, ఆకుల లచ్చన్న, ఊరే జల, సురేఖ, ముసుకు గంగవ్వ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**కడెం, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం కడెం మండలంలోని కొండుకూరు గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కోనుగులు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల గురించి ఆలోచించే ఏకైక ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని తెలిపారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 2 లక్షల లోపు గల రైతుల రుణాన్ని మాఫీ చేశామని అన్నారు.రైతులు



వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి



**మంచిర్యాల, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**

కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు కోరారు. శుక్రవారం మార్క్స్ భవన్ లో ఏర్పాటు చేసిన కార్మిక సంఘాల జేఏసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయడం కోసం ఈ నెల 27న మార్క్స్ భవన్‌లో కార్మిక సంఘాల సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందని అన్నారు. కార్మికులు ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ కార్పొరేట్ల మెప్పు కోసమే కార్మిక చట్టాలను కుదించాలని ఆరోపించారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ పతనం ప్రారంభమైందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను మానుకోవాలని, లేని పక్షంలో దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు.



## కొనుగోళ్లు కేంద్రాన్ని

# సద్వినియోగం చేసుకోవాలి

### ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

**కుభీర్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**

రానున్న వేసవి కాలంలో వ్యవసాయ అధికారులు ప్రతి గ్రామంలో గూగుల్ సర్వే ద్వారా రైతులు పండించే పంటలను నమోదు చేసేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని ముథోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కుభీర్ మార్కెట్ కార్యాలయంలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో జొన్నల కొనుగోళ్ల కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ముందుగా యంత్రాలకు పూజలు చేసి రైతుకు శాలవాతో సన్మాంచారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముథోల్ నియోజకవర్గ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు ప్రభుత్వ కొనుగోళ్లు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. దీంతో నియోజకవర్గంలో మొత్తం 20వేల ఎకరాల్లో జొన్న పంట సాగు చేయగా అందులో కుభీర్‌లో పెద్ద మొత్తం రైతులు 10 వేల ఎకరాల్లో జొన్న పంటను సాగుచేశారు. దళారీ వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రభుత్వ కొనుగోళ్లు ద్వారా 3371మద్దతు ధర కల్పించి కొనుగోళ్లు చెప్పటడం జరుగుతుంది. దీంతో రైతులు పండించిన పంటలను ప్రభుత్వ కొనుగోళ్లు కేంద్రాన్నికి తీసుకువచ్చి ఆర్థికంగా ముందుడాలని కోరారు. ఎకరానికి 14క్వాంటల్ జొన్నలను తీసుకువచ్చి అధికారులకు సహకరించగలరు. అదే విధంగా నిర్మల్ జిల్లాలోనే అతి పెద్ద మండలమైన కుభీర్‌లో ఒకే కేంద్రం ఉండడంతో రైతులకు దూర భారం అవుతుందనే విషయం వ్యవసాయ సహకార సంఘం, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ గంగాచరణ్ ఎమ్మెల్యేకు తెలపడంతో ఆయన స్పందించి మండలంలో మరో కేంద్రం చాత గ్రామంలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. మహారాష్ట్ర సరిహద్దులో చెక్క్ పోస్ట్ ఏర్పాటు చేస్తే మహారాష్ట్ర నుంచి సరఫరా కాకుండా ఉంటుందన్నారు. హమాలీలకు కూలీ ఛార్జీలు పెంచేలా చూడాలని ఎమ్మెల్యేకు తెలపడంతో ఆయన అన్ని కేంద్రాల్లో ఎలాంటి చార్జీలు ఉంటాయో ఎక్కడ కూడా తగ్గకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్ పి ఏసిఎస్ చైర్మన్ గంగాచరణ్, మాజీ ఎంపీపీలు పాల్గొన్నారు.

# జన్నారంలో మోడీ, అమిత్ షాల ఫ్లెక్సీల దహనం

**జన్నారం, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ అధినాయకరాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు ఈడీ సమన్లు జారీ చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రధాన రహదారిపై ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం మోదీ, అమిత్‌షాల ఫ్లెక్సీ బొమ్మలను దగ్ధం చేశారు. సందర్భంగా ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర నాయకులు సోహెల్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కక్ష సాధింపుగా వ్యవహరిస్తూ, ప్రతిపక్ష పార్టీల నాయకులపై అక్రమ కేసులు బనాయించడం సరికాదన్నారు. ప్రజా పాలన చేతగాక కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, కాంగ్రెస్ అధినాయకులపై అక్రమ కేసులు బనాయించడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి కేసులకు కాంగ్రెస్ పార్టీ భయపడదు అన్నారు. అక్రమ ఈడీ కేసులను వెంటనే వెనక్కు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేకుంటే తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నామన్నారు కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ ఎన్ ఎస్ యుఐ జిల్లా నాయకులు అజ్మత్ ఖాన్, మండల ప్రధాన కార్యదర్శి, మేకల మాణిక్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం



మోహన్ రెడ్డి, ముత్యం రాజన్న నాయకులు రాజశేఖర్, నందు నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం సతీష్, నరసింగరావు ఎన్ఎస్‌ఈఐ నాయకులు పాల్గొన్నారు.

# 100 కిలోల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ మండలం అందవెల్లి, బోదపల్లి గ్రామాలను అడ్డాలుగా చేసుకొని వివిధ గ్రామాలకు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్న 100 కిలోల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం పరచుకున్నట్లు టాస్క్ ఫోర్స్ సీఐ రాణ ప్రతాప్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. అందవెల్లి గ్రామానికి చెందిన మహేందర్ నకిలీ బిటి విత్త నాలను మంచిర్యాల జిల్లా భీమిని మండలంలోని పెద్ద గ్రామానికి చెందిన సల్మాన్ నుండి తీసుకు వచ్చి ఈ ప్రాంతంలో అమ్మకాలు చేపట్టేందుకు యత్నించగా విశ్వసనీయ సమాచారంతో టాస్క్ ఫోర్స్ సిబ్బంది విత్తనాలతో పాటు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడ్డ విత్తనాల విలువ రూ. 3.50 లక్షలు ఉంటుందని నకిలీ విత్తనాలను పోలీస్‌స్టేషన్‌లో అప్పగించినట్లు ఎస్సిఐ తెలిపారు. నకిలీ పత్తి విత్తనాలను అమ్ముతున్న వారి వివరాలు పోలీసులకు తెలపాలని సూచించారు. దాడుల్లో ఎస్ఐ వెంకటేష్ సిబ్బంది మధు, రమేష్ పాల్గొన్నారు. అమాయక రైతులను మోసం చేసే వారిని, జిల్లాలో నకిలీ పత్తి విత్తనాలు అమ్మేవారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. ఈ టాస్క్‌లో టాస్క్ ఫోర్స్ సిఐ రాణా ప్రతాప్, ఎస్ఐ వెంకటేష్, కానిస్టేబుల్స్ వీ. మధు, పీ. రమేష్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.






## మావోయిస్టులకు వ్యతిరేకంగా వాల్ పోస్టర్లు

**కోటపల్లి, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**
కోటపల్లి మండలంలోని పంగిడి సోమవారం, నక్కల పెల్లి, వెంచపల్లి, గ్రామాల్లో మావోయిస్టులకు వ్యతిరేకంగా ఆదివాసీ యువజన సంఘం పేరుతో వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఆదివాసీలు తిరుగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరికలు జారి చేశారు. మావోయిస్టులకు వాళ్ళ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా వాల్ పోస్టర్లు వేశారు. జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, సిఐ సుధాకర్‌లు పోస్టర్లు వెలిసిన ప్రభావిత ప్రాంతాల్లో పరిశీలించారు. అనంతరం సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. వాల్ పోస్టర్లు ఎవరు వేశారు. ఎందుకు వేశారు. సమగ్ర విచారణ చేస్తామన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలపై పోస్ట్.. ఒకరిపై కేసు నమోదు

**ఆదిలాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**



కాంగ్రెస్ కార్యకర్తలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఆదిలాబాద్ వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలపై పట్టణానికి చెందిన శైలేష్ అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వాట్సప్ మెసేజ్ పోస్ట్ చేసినట్లు అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రూపేష్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

## వన్ నేషన్ - వన్ ఎలక్షన్‌తో ప్రభుత్వంపై తగ్గనున్న భారం




**మంచిర్యాల, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**
బీజేపీ నాయకులు మంచిర్యాల పట్టణంలోని డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ లో వాకర్స్ కలిసి వన్ నేషన్ - వన్ ఎలక్షన్ గురించి వివరించారు. లోక్ సభ, శాసనసభకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఎన్నికల ఖర్చు తగ్గి భారం తగ్గుతుందన్నారు. సమయం కూడా వృధా కాదన్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ గురించి ప్రజలందరికీ తెలియజేయాలని ఉద్దేశ్యంతో ప్రజల ముందుకు వస్తున్నామని, దీని వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తున్నామన్నారు.

## ఈదురుగాలుల బీభత్సం

**మామడ, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**
మండలంలో అకాలవర్షం, ఈదురుగాలులు బీభత్సం సృష్టించింది. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో శుక్రవారం కురిసిన అకాల వర్షంతో నువ్వు, వరి పంట తడిసిపోయింది. పంట తడిసిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. చేతికి వచ్చిన పంటలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వరి, మొక్కజొన్న తడిసిముద్దయిపోంది. భారీగా వీచిన ఈదురు గాలులకు ఇంటిపై కప్పులు, నువ్వు, వరి పంటలతోపాటు చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. విద్యుత్ వైర్లు ఇండ్లపై వేలాడాయి.. దీంతో పలు చట్లో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

## ప్రేమ్‌సాగర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



**ముథోల్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**
దుబాయ్‌లో మృతి చెందిన సోన్ మండల కేంద్రానికి చెందిన ప్రేమ్ సాగర్ కుటుంబ సభ్యులను శుక్రవారం ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల ప్రేమ్‌సాగర్ దుబాయ్‌లో హత్యకు గురైన విషయం తెలిసిందే.. ఈ విషయమై బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంబంధిత అధికారులు, విదేశాంగ శాఖ అధికారులతో మాట్లాడి మృతదేహాన్ని స్వదేశానికి తీసుకువచ్చేదిశగా చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. రెండు మూడు రోజుల్లోపే ప్రేమ్‌సాగర్ మృతదేహం స్వదేశానికి తీసుకువచ్చేందుకు సహకారం అందిస్తామన్నారు. మండల జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



**బెల్లంపల్లి, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**
ప్రపంచంలో ప్రజలు చేసిన పాపాలనుమోసిన ఏసుక్రీస్తు మరణం సంభవించిందని సంబంధిత పాపాలను మోసిన ఏసు క్రీస్తు మర ణమే గుడ్ ఫ్రైడే అని కల్వరి మినిస్ట్రీస్ చర్చ్ సిస్టర్ షారోన్ అన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా బెల్లంపల్లి పట్టణం లోని కల్వరీ మినిస్ట్రీస్ చర్చిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో సిస్టర్ షారోన్ ప్రసంగించారు. ఏసుక్రీస్తు పాపుల రక్షకుడని ఆయనను నమ్మిన వారు నిత్యజీవితం పొందుతారని ఆమె ప్రకటించారు. ఈ సందర్భంగా సండేస్కూల్ పిల్లలు యేసుక్రీస్తు సిలువ మరణం పై వేసిన స్కిట్ అలరించింది. ఈ ప్రత్యేక ప్రార్థనలకుబెల్లంపల్లి, మందమర్రి, గోదావరిఖని, మంచిర్యాల, కాగజ్ నగర్, తదితర ప్రాంతాల నుంచి క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**ముథోల్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**
రైతులు జొన్నల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. నిర్మల్, ముథోల్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో వారు వేరువేరుగా జొన్నల కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రారంభించారు. అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్‌లో ఎఫ్ ఎస్సీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. కొనుగోలు కేంద్రంలో జొన్న పంటకు క్వింటా కనీస మద్దతు ధర రూ. 3371 లభిస్తుందన్నారు. రైతులందరూ తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని లబ్ది పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, రాజు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లాలో మరో పైలట్ ప్రాజెక్ట్

**ఆదిలాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**
ఇందిరా గిరి సోలార్ జల వికాసం పథకానికి రూ.12,500 కోట్ల ఖర్చు చేయాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఈ పథకం విధి విధానాలను త్వరలో ఖరారు చేయనున్నారు. ఆదిలాబాద్, భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయాలన్నారు. గిరిజనులకు ఆర్వోఎఫ్ఆర్ చట్టం కింద కేటాయించిన భూములను సాగులోకి తీసుకొచ్చి.. వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఈ పథకం ఉపయోగపడనుంది.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మంచిర్యాల, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**
నస్పూర్ కృష్ణ కాలనీలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో 1998 నుంచి 2007 వరకు చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. పది బ్యాచ్‌ల విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. పదేళ్ల తమ పాఠశాల జ్ఞాపకాలను ఒకరితో ఒకరు పంచుకుంటూ ఆనందంలో మునిగిపోయారు. విద్యార్థులు ఉత్సాహంగా చేసిన నృత్యాలు, ఆలపించిన పాటలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఆచార్యులు రఘునందన్ రావు మాట్లాడుతూ శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలు సంస్కృతికి నిలయాలని, ఇక్కడ విద్యను అభ్యసించిన విద్యార్థులు సమాజంలో, ప్రపంచంలో భారత సంస్కృతిని కాపాడటానికి ముందుంటారని తెలిపారు.

## అరవింద్ గ్యాస్ ఏజెన్సీ వారిపై చర్యలు తీసుకోవాలి

**బెల్లంపల్లి, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని అరవింద్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు ఐదు కిలోమీటర్ల పరిధిలో ఉన్నవారికి అదనపు చార్జీలు తీసుకోకుండా ఫ్రీగా డెలివరీ చేయాల్సి ఉండగా అదనంగా డబ్బులను వినియోగదారుల నుండి వసూలు చేయడాన్ని అరికట్టాలని మంచిర్యాల జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావుకు సిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయనమాట్లాడుతూ బెల్లంపల్లిలో కొన్నేళ్లుగా నుండి అరవింద గ్యాస్ ఏజెన్సీ వాళ్ళు రూ.3 అదనంగా తీసుకుంటున్నారు, రూ.877 ఉన్న గ్యాస్ సిలిండర్ రూ.880 తీసుకొని చిల్లర డబ్బులు మూడు రూపాయలు ఇవ్వటం లేదని, అదేవిధంగా ఇన్స్పెక్షన్ చేయకుండా గ్యాస్ పైపు, రెగ్యులేటర్ పేరిట 200 రూపాయలు అదనంగా తీసుకుంటున్నారని అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని అదేవిధంగా ఐదు కిలోమీటర్ల పరిధిలో గ్యాస్ను ఫ్రీగా డెలివరీ చేయవలసి ఉండగా ఫ్రీగా డెలివరీ చేయడం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి మూడు రూపాయలే కావచ్చు కానీ అది లెక్క చేస్తే నెలలో కొన్ని లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్నారన్నారు సంబంధిత అధికారులు స్పందించి బెల్లంపల్లిలోని అరవింద్ గ్యాస్ ఏజెన్సీ వారిపైన చర్య తీసుకోవాలన్నారు. ఇకపై ఇలాంటి సంఘటనలు పునవృతం కాకుండా చూడాలన్నారు.

# మావోయిస్టులతోనే వెనకబాటుతనం

## జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు




**చెన్నూర్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**
గతంలో మావోయిస్టు పార్టీ కార్యకలాపా లతోనే ఈ ప్రాంతం వెనకబాటు తనానికి గురైందని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గురువారం రాత్రి చెన్నూరు, కోటపల్లి, వేమనపల్లి, భీమారం మండలా ల్లోని పలు గ్రామాల్లో మావోయిస్టు కార్యకలాపాలకు వ్యతిరేకంగా వాల్ పోస్టర్లు వెలి శాయన్నారు. వెలిసిన వాల్ పోస్టర్లపై ప్రాథమిక విచారణ చేపట్టగా ఆదివాసీ సంఘం నాయకులు పోస్టర్లు వేసినట్లు తెలిసిందన్నారు. మావోయిస్టులు ముఖ్యంగా ఆదివాసీల ను ప్రలోభ పెట్టి పార్టీలో చేర్చుకుంటున్నారన్నారు. పదేళ్ల క్రితం మావోయిస్టు కార్యకలాపాల మూలంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందలేదన్నారు. మావోయిస్టు సిద్ధాంతాల కు కాలం చెల్లిందన్నారు. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో మావోయిస్టులను ఏరి వేస్తున్నారన్నారు. మావోయిస్టు పార్టీలోకి ఎవరు వెళ్లకూడదన్నారు. ఎవరైనా పార్టీ కార్యాకలాపాల్లో పాల్గొంటే స్వచ్ఛందంగా లొంగి పోవచ్చని సూచించారు. వారికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తామన్నారు. మావోయిస్టులపై తిరు గుబాటు చేయాలని పిలుపునిచ్చారు. వాల్ పోస్టర్లు వేసిన ఆదివాసీ యువకులను ఆయన అభినందించారు. ఈ సమావేశంలో చెన్నూరు, రూరల్ సీఐలు దేవేందర్‌రావు, సుధాకర్‌లు పాల్గొన్నారు.



## నాలుగు ఇసుక ట్రాక్టర్ల సీజ్

**కాగజ్‌నగర్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**
కొమరంభీం జిల్లా కాగజ్‌నగర్ మండలం జగన్నాథపూర్ పెద్దవాగు నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా యధేచ్ఛగా కొనసాగుతుంది. శుక్రవారం కాగజ్‌నగర్ తహసీల్దార్ ఆకస్మిక తనిఖీలు చేపట్టి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 4 ట్రాక్టర్లను పట్టుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ.. అక్రమంగా ఇసుక రవాణా చేస్తే ట్రాక్టర్లను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## వక్ఫ్ సవరణ చట్టం వెనక్కు తీసుకోవాలని నిరసన




**బోథ్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్టాన్ని వెంట నే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మైనార్టీలు నిరసన వ్యక్తం చేశారు. బోథ్ మండల కేంద్రంలోని పలు మసీదులలో శుక్రవారం నమాజ్ అనంతరం ముస్లింలు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. వక్ఫ్ ఆస్తులు, ముస్లిం సమాజ హక్కులపై కొత్త చట్టం ప్రభావితం చేస్తుందన్నారు. ఈ చట్టంతో వక్ఫ్ ఆస్తులకు రక్షణ లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముస్లిం ప్రజ ల ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడం వంటిదేనని పేర్కొన్నా రు. ఈ నూతన వక్ఫ్ సవరణ చట్టం ముమ్మాటికీ ఆర్టికల్ 26 ను ఉల్లంఘిస్తుందని, వెంటనే ఈ చట్టం వెనక్కు తీసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో మౌలానా అఖీల్ అహ్మద్, మాజీదుద్దీన్, అబ్దుల్‌అలీ, ఫయీమ్ తదితరులు పాల్గొన్నారు.

## శైలేష్‌ను అరెస్టు చేయాలి

**ఆదిలాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**
సోషల్ మీడియాలో పరుష పదాలను వాడుతూ దూషించిన ఆదిలాబాద్ పట్టణంలోని ద్వారకనగర్ కాలనీకి చెందిన శైలేష్ అనే వ్యక్తిపై అట్రాసిటీ, నాన్ బేలేబుల్ కేసులు నమోదు చేసే అరెస్టు చేయాలని ఆదిలా బాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీసులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నగేష్, సంజీవరెడ్డి లు మాట్లాడుతూ.. పట్టణానికి చెందిన శైలేష్ అనే వ్యక్తి కాంగ్రెస్ కార్యకర్తలను, నాయకులను దూషిస్తూ కాంగ్రెస్ నాయకులను దూషిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేయాడాన్ని ఖండిస్తున్నామన్నారు. నాన్ బెలబుల్ కేసులు వేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.



## రైతుల కోసమే కొనుగోలు కేంద్రాలు



**సారంగాపూర్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**
మండలంలోని ఆలూరు గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రం, మండల కేంద్రం తోపాటు కౌట్ల (బి)లో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాలను నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు.రైతులు పండించిన పంటను ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొను గోలు కేంద్రాల్లోనే విక్రహించి ప్రభుత్వ మద్దతు ధర వరి క్వింటాలుకు మొదటి రకం రూ.2320/- రెండవ రకం రూ 2300/- , జొన్నలు క్వింటాలుకు రూ.3371 /- మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ అయిర నారాయణ రెడ్డి, మార్కెట్ చైర్మన్ హాది, వైస్ చైర్మన్ శంకర్ రెడ్డి,బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు నరేష్, నాయకులు రావుల రామ్ నాథ్, రామ్ శంకర్ రెడ్డి, చంద్ర ప్రకాష్ గౌడ్, సాయబ్ రావు, విలాస్, వీరయ్య, తిరుమల చారి, మధు, రాజు, నర్సయ్య, గణపతి, భోజాన్న, బీమాలింగం, తహశీల్దార్ శ్రీదేవి, ఏ.ఒ వికర్ హైమద్, సెక్రటరీ దుమనాయక్ సిఈఓ సలీం, వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**దస్తురాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**
రైతులు ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.శుక్రవారం బుట్టపూర్, రేవోజీపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.అంతక ముందు పోచమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం పని చేస్తోందని అన్నారు.ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## సమావేశాన్ని బహిష్కరించిన ఏఐటీయూసీ ఫిట్ కమిటీ

**మందమర్రి, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**
ఏరియాలోని కేకే 5 గనిపై గని యజమాన్యం గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)తో నిర్వహించిన మైన్ కమిటీ సమావేశాన్ని శుక్రవారం ఏఐటియుసి మైన్ కమిటీ సభ్యులు బహిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ గని కార్యదర్శి గాండ్ల సంపత్ మాట్లాడుతూ గనికి కొత్తగా వచ్చిన మేనేజర్ మొండి వైఖరికి నిరసనగా మైన్ కమిటీ కమిటీ సమావేశాన్ని బహిష్కరించడం జరిగిందని అన్నారు. గతంలో జరిగిన మైన్స్ కమిటీ సమావేశంలో యాజమాన్యం దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను ఇంతవరకు నెరవేర్చలేదని ఆరోపించారు. ఈ విషయమై సభ్యులు గని మేనేజర్‌ను ప్రశ్నిస్తే, పిట్ కార్యదర్శితో మాట్లాడను, కమిటీ సభ్యులతోనే మాట్లాడతానని యూనియన్‌ను కించపరిచేలా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. అదేవిధంగా గని మేనేజర్‌ని అంటూ స్వయంగా కార్మికులకు తన ఫోన్ నెంబరు ఇచ్చి, ఏదైనా సమస్య ఉంటే యూనియన్లకు కు సంబంధం లేకుండా, నేరుగా తనని కలవాలని చెబుతూనే, కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం కలిస్తే, వారితో ఇబ్బందిగా మాట్లాడటమే కాకుండా, వారిని బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. ఇప్పటికైనా మేనేజర్ తన మొండి వైఖరిని మార్చు కోకుంటే గుర్తింపు కార్మిక సంఘంగా ఆందోళనలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పిట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో వివాహిత మృతి

**ముథోల్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**



మండల కేంద్రమైన ముధోల్‌లోని మహాలక్ష్మి గల్లికి చెందిన వివాహిత ఠాగూర్ పూజా(36) వడ దెబ్బతో శుక్రవారం మృతి చెందింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గత మూడు రోజుల నుండి వ్యవసాయ పనుల నిమిత్తం ఎండలో పని చేయడంతో తీవ్ర అస్వస్థకు గురైంది. దీంతో శుక్రవారం వాంతులు రావడంతో కుటుంబసభ్యులు స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యుల సూచన మేరకు నిజామాబాద్ కి తీసుకెళ్లగా ఆసుపత్రి లో మృతి చెందింది. మృతురాలికి భర్తతోపాటు కుమార్తె, కుమారుడు ఉన్నారు.

# యువత డ్రగ్స్‌కు బానిసలు కావద్దు




**తాండూర్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**
యువత డ్రగ్స్‌కు బానిసలు కావద్దని తాండూర్ సీఐ కుమారస్వామి అన్నారు. సమాజంలో శాశ్వతంగా డ్రగ్స్‌ను నిర్మూలించేందుకు, యువత డ్రగ్స్ వైపు దృష్టి సారించకుండా ఉండేందుకు కబడ్డీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. శుక్రవారం తాండూర్‌లోని సీఐ కార్యాలయంలో నిర్వ హించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాండూ ర్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో బెల్లంపల్లి సబ్ డివిజన్ స్థాయిలో పెద్ద ఎత్తున కబడ్డీ టోర్నమెంట్ నిర్వహిం చేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలో ప్రతి మండలానికి రెండు టీంలు పాల్గొనవచ్చని, మొత్తం 20 టీంలు పాల్గొంటాయన్నారు. ఈ నెల 25న టోర్నమెంట్‌ను రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా ప్రారంభిస్తారన్నారు. యువత డ్రగ్స్‌కు బానిసలు కావద్దని, చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐలు కిరణ్‌కు మార్, సౌజన్య, గంగారాం తదితరులు పాల్గొన్నారు.





# ఏసీబీకి పట్టుబడ్డ నస్పూర్ ఎస్సై

- అరెస్టు చేసి కరీంనగర్ కోర్టుకు తరలింపు
- గుప్త నిధులకు సంబంధించిన కేసులో బాధితుడిని ఇబ్బందిపెడుతున్న ఎస్ఐ
- కోర్టు ఆదేశాలను సైతం ధిక్కరించిన వైనం
- ఏసీబీ డీఎస్పీ విజయ్‌కుమార్ వెల్లడి

**మంచిర్యాల, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా సీసీసీ నస్పూర్ పోలీసు స్టేషన్‌లో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి ఎస్ఐపై కేసు నమోదు చేసిన సంఘటన శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లాలో గుప్త నిధులకు సంబంధించిన వ్యవహారంలో జనవరి 25న నస్పూర్ పోలీసులు కేసు నమోదు ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి కోర్టు సీజ్ చేసి న రూ.2లక్షలు తనకు ఇవ్వాలని బాధితుడు ప్రభంజన్ కోర్టుకు విజ్ఞప్తి చేయగా అతని డబ్బులు అతనికి ఇవ్వాలంటూ కోర్టు ఈ నెల 4న ఆదేశాలు జారీ చేసింది. దీనితో బాధితుడు సీసీసీ ఎస్ఐ నెల్కి సుగుణాకర్‌ను కలిసి తన డబ్బులు తనకు ఇవ్వాలని కోరాడు. పది రోజులుగా పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్నాడు. ఎస్ఐ తనకు ఈ కేసుకు సంబంధించి వివిధ పనులకు రూ. 1.50 లక్షలు ఖర్చయ్యాయని, తన వద్ద రూ. 50 వేలు మాత్రమే ఉన్నాయని చెప్పి, బాధితుడికి రూ. 2లక్షలు ఇస్తున్నట్లుగా ఒక ఫోటో తీసి, కొంత సమయం తర్వాత తనను కలవమని ఫిర్యాదుదారునికి చెప్పి ఏమి ఇవ్వకుం డా వెళ్లిపోయాడు. బాధితులు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతుండగా ఈ నెల 10వ తేదీన డబ్బులు చెల్లిస్తానని ఎస్ఐ స్టేషన్‌కు పిలిపించి రూ.50 వేలు మాత్రమే ఉన్నాయని తీసుకొని వెళ్లాల్సిందిగా ఒత్తిడి చేసేటప్పుడు ఎస్ఐ మాట్లాడిన మాటలను ప్రభంజన్ రికార్డు చేసుకొని ఏసీబీకి అందజేశారన్నారు. ఇలా బాధితున్ని ఇబ్బందులకు గురి చేస్తున్న ఎస్ఐ సుగుణాకర్‌ని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపర్చనున్నట్లు వెల్లడించారు. మరోవైపు కోర్టు ఆదేశాలను ధిక్కరించడమే కాకుండా, బాధితుడిని ఇబ్బందులకు గురి చేశాడనే ఆరోపణలపై అతన్ని అదుపులోకి తీసుకున్నామన్నారు. బాధితునికి డబ్బులు చెల్లించకుండా, సొంతానికి వినియోగించుకున్న అందుకు కేసు నమోదు చేసుకొని రిమాండ్‌కు తరలిస్తున్నామని తెలిపారు. ఈ దాడుల్లో ఏసీబీ అధికారులు స్వామి, కిరణ్ పాల్గొన్నారు.



# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**మందమర్రి, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**

మందమర్రి మండలంలోని పలు గ్రామాల్లో గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవ సోదరులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో శుక్రవారం క్రైస్తవ సోదరులు ఉపవాస ప్రార్ధనలతో గుడ్‌ఫ్రైడే వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా యేసు క్రీస్తు శిలువపై పలికిన 7 మాటలను ధ్యానించారు. ఈ సందర్భంగా పాస్టర్ రెవ.బంటు జెర్మీయా మాట్లాడుతూ... క్రీస్తు ప్రేమ, త్యాగం, క్షమమనందరికి అనుసరణీయమన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రీస్తు జీవితాన్ని గుర్తు చేసుకోవటం ప్రపంచ మానవాళి కోసం ఆయన పడిన తపన ప్రజలందరికీ గుర్తు చేయటం గొప్ప విషయమన్నారు. క్రీస్తు జీవితాన్ని ప్రజలందరూ గుర్తుంచుకోవాలని యేసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికి అందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు రవి, రాజరత్నం, సంజీవయ్య, కిషోర్, సంధ్య, రీటా, మధుసూదన్ లు పాల్గొన్నారు.



# అదుపుతప్పి ఇటుక ట్రాక్టర్ బోల్తా

## ప్రమాదం నుండి బయటపడ్డ మైనర్ బాలుడు



**ముథోల్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రమైన ముథోల్ నుండి విట్టోలి గ్రామం వైపు వెళ్ళే దారిలో శుక్రవారం డ్రైవర్ నిర్లక్ష్యంతో ఇటుక ట్రాక్టర్ బోల్తా కొట్టింది.ఇటుక లోడ్ తో ఉన్న ట్రాక్టర్ లో ఇద్దరు కూలీలు ట్రాలిపై కూర్చుని ఉన్నారు. ఉన్న ఇద్దరు కూలీలలో ఓ మైనర్ బాలుడు ఉన్నాడు.మైనర్ బాలుడు ప్రమాదం నుండి బయట పడగా ఉన్న మరో వ్యక్తికి గాయాలయ్యాయి. ట్రాక్టర్ బోల్తా పడిన విషయం పోలీసులకు తెలియగానే ఘటన స్థలం వద్ద వెళ్లి పరిశీలించారు. గాయాలపాలైన వ్యక్తికి చికిత్స కొరకు అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ మద్యం మత్తులో ఉండడంతో ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు.

**ఇటుక బట్టీల పనుల్లో మైనర్ పిల్లలు..**

ఇటుక బట్టీల వ్యాపారం అక్రమార్జనే ధ్యేయంగా యదేచ్ఛగా ఇష్టారీతిలో కొనసాగుతోంది. ఇటుక బట్టీల యజమానులు వాటి నిర్వహణకు కనీస నియమాలను పాటించకుండా వ్యాపారం పెద్ద ఎత్తున కొనసాగిస్తున్నారు. ముథోల్ మండలంలో దాదాపు ఇటుక బట్టీలు ప్రధాన రోడ్డుకు పక్కనే నెలకొల్పి ఉన్నాయి. ఇటుక తయారీ నిర్వహణ పనులు రోడ్డుపై ప్రయాణించే వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఈ విషయమై అధికారులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన అధికారుల నుండి ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖాలాలు లేవు.

# వరంగల్ సభను విజయవంతం చేద్దాం

**ఆదిలాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ 14 ఏళ్లపాటు శ్రీరాముని వనవాసం స్ఫూర్తితో పోరాడి రాష్ట్రాన్ని సాధించి, అన్నీ రాష్ట్రాలకు తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దరని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల సందర్భంగా వరంగల్‌లో ఈనెల 27న నిర్వహించే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సభ విజయవంతానికై ఆదిలాబాద్‌లో పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి స్వయంగా పార్టీ జెండా గద్దెకు రంగులు వేస్తూ, గోడలపై ప్రచార వాల్ పెయింటింగ్ లు వేసి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ.. ప్రాణాన్ని ఫణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువచ్చి వారి అభివృద్ధికి పాటుపడడం జరిగిందన్నారు. ఆంధ్ర సమైక్య పాలనలో తెలంగాణకు నిధులు, నీళ్లు, ఉద్యోగాలు లేక కరువు



ఉండేదని, నేడు ప్రత్యేక రాష్ట్రంలో తెలంగాణ సుభిక్షంగా విద్యా, వైద్యం, ఉద్యో గం అన్ని రంగాలలో ముందుండేలా కేసీఆర్ వ్యూహాత్మకంగా పాలన సాగించారని గుర్తు చేశారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ తెలంగాణ ప్రతిష్టను దిగజారుస్తుందని యావత్ తెలంగాణ ప్రజల ఆత్మగౌరాన్ని మరోసారి దెబ్బ తీసే ప్రయత్నంలో కాంగ్రెస్ మోసపూరిత పాలన కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకు లు ఇజ్జగిరి నారాయణ, అజయ్, శ్రీనివా స్, గంద్రత్ రమేష్, సంతోష్, నర్సాగౌడ్, విట్టల్, కుమ్రా రాజు పాల్గొన్నారు.



# కనీస పెన్షన్ 5 వేలకు పెంచాలి

## బీఎంఎస్ జాతీయ నాయకులు లక్ష్మారెడ్డి

**మంచిర్యాల, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**

కనీస పెన్షన్ ను రూ.5 వేలకు పెంచాలని, ఎఫ్ పీ ఎస్ 1971 పింఛను దారులకు ప్రస్తుతమున్న రూ. 1000 కనీస పెన్షన్ ఇవ్వాలని బీఎంఎస్ జాతీయ నాయకులు, సీఎంపీఎఫ్ ట్రస్టీ బోర్డ్ సభ్యులు కొత్త కాపు లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం ఢిల్లీలో బోర్డ్ ఆఫ్ ట్రస్టీ ఛైర్మన్ విక్రమ్ దేవ్‌దత్ అధ్యక్షతన జరిగిన కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ఆఫ్ ట్రస్టీ (బీఓటీ) 184వ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులకు కనీస పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎక్స్చేంజ్ ట్రేడెడ్ ఫండ్ (ఈటీ ఎఫ్) లో పెట్టుబడుల శాతాన్ని 7 నుంచి 10 వర కు పెంచేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సీఎంపీఎఫ్ ప్రధాన కార్యాలయం లో కూడా పెట్టుబడులను అజమాయిషీ చేసే యంత్రాంగం కూడా ఉండాలని సూచించారు. నూటికి నూరు శాతం ఆన్ లైన్ పద్ధతి అమలు అయ్యేటట్లు చూడాలని కోరారు. వచ్చే మే నెలాఖరు వరకు పూర్తయ్యేటట్లు చూస్తామని బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి చెప్పారన్నారు. కోలిండియా నిర్ణయించినట్లు సింగరేణి యాజమాన్యం కూడా పెన్షన్ ఫండ్‌లో ప్రతి టన్ను బొగ్గు పైన రూ. 20 జమచేయాలని బోర్డు సభ్యులందరూ సూచించగా, సింగరేణి సీఎండి బలరాం నాయక్ అంగీకరించారని తెలిపారు. ఈ సమావేశంలో కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ విజయ్ కుమార్ మిశ్రా, అదనపు కార్యదర్శి రూపిందర్ బ్రార్, ఆర్థిక సలహాదారు నిరుపమ కొట్రు, డిడిజి సంతోష్, బిఎంఎస్ ప్రతినిధి, ట్రస్టీ బోర్డ్ సభ్యులు ఆశిష్ మూర్తి, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారని వెల్లడించారు.

# సింగరేణి మెడికల్ చీఫ్ ఆఫీసర్‌గా కిరణ్ రాజ్

**మందమర్రి, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**

సింగరేణి సీఎండి బలరాం నాయక్ ఆదేశాల మేరకు నూతన మెడికల్ చీఫ్ ఆఫీసర్‌గా డాక్టర్ కిరణ్ రాజ్ నియామకమయ్యారు. ఐఎన్‌టీయూసీ నాయకులు డాక్టర్ కిరణ్ రాజ్‌ని కలిసి శుభాకాంక్షలు తెలుపు తూ శాలువాతో సత్కరించారు. సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలు, మెడికల్ నియామకం చెకప్‌లు త్వరగా పూర్తి చేయాలని కోరారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి



**మంచిర్యాల, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**

ఓవైపు మబ్బులు.. మరోవైపు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడంతో రైతులు లబోదిబో మంటున్నారు. జిల్లాలో దాన్యం కొనుగోలు కేంద్రాల ను సంబంధిత శాఖ అధికారులు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని రైతులు వాపోతున్నారు. హాజీపూర్ మండలం కర్ణ మామిడి, హాజీపూర్ గ్రామాల లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంతవరకు ప్రారం భించకపోవడంతో రైతులు చేసేదేమి లేక జిల్లాస్థాయి అధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన జిల్లా అదనపు కలెక్టర్ మోతీ లాల్ సివిల్ సప్లై శాఖ కార్యాల సిబ్బందికి పరిస్థితిని సమీక్షించాలని ఆదేశాలు జారీ చేశారు. సిబ్బంది కొనుగోలు కేంద్రాలను సందర్శించి వరి ధాన్యం రైతులు ఏ రోజు కేంద్రాన్ని తీసుకువచ్చారు, దాన్యం తేమ శాతం ఎంత ఉందో పరిశీలించి అధికారులకు నివేదిక అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మోతీలాల్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ఉంచాలని, నిర్వాహకులు కేంద్రంలో ఉంటూ రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వాలని, తేమ హరిన ధాన్యాన్ని తూకం వేయించి కేంద్రానికి ట్యాగింగ్ ఉన్న మిల్లుకు మాత్రమే ధాన్యాన్ని తరలించాలని ఏజెన్సీల నిర్వాహకులకు ఆదేశించారు. రైతులకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## బెతెస్తా ట్రస్ట్ ఆధ్వర్యంలో
# మజ్జిగ పంపిణీ

**మందమర్రి, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**
బెతెస్త వాలంటరీ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. పట్టణంలోని పాలచెట్టు ప్రాంతంలో గుడ్ ఫ్రైడేను పురస్కరించుకొని శుక్రవారం సంస్థ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు కె.ఆనంద్ మాట్లాడారు. ఏసుక్రీస్తు సర్వ మానవాళి శ్రేయస్సు కోసం శిలువ మరణం పొందిన రోజును శుభ శుక్రవారం గా పాటిస్తారని అన్నారు. దీనిలో భాగంగానే పట్టణ ప్రజలకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు స్టీఫెన్, డబ్ల్యు సురేందర్, సిహెచ్ మల్లేష్, జాన్‌లు పాల్గొన్నారు.

# ఆర్టీసీ మర్యాద దినోత్సవం

**నిర్మల్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**
ఆర్టీసీలో ప్రతీ నెల మూడో శుక్రవారం ప్రయాణికుల మర్యాద దినోత్సవం జరుపుకుంటారు. ఇందులో భాగంగా నిర్మల్ డిపో మేనేజర్ పండరి శుక్రవారం నిర్మల్ బస్టాండ్‌లో ప్రతీ బస్సులో ఎక్కుతూ ప్రయాణికులను పలకరిస్తూ గులాబీ పువ్వు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణం సురక్షితం, సుఖవంతం, శుభప్రదమన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి సంస్థ మనుగడకు పాటుపడాలన్నారు. గమ్యం యాప్‌ను ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవాలని తెలిపారు. అలాగే ప్రయాణికులకు కీ చైన్‌లు అందచేశారు. ఈ కార్యక్రమములో అసిస్టెంట్ మేనేజర్ ఐ.రాజశేఖర్, అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ కుమార్, స్టేషన్ మేనేజర్ ఏఆర్ రెడ్డి, వీజీ రెడ్డి, కంట్రోలర్లు తదితరులు పాల్గొన్నారు.

# మంచంపై నుండి పడి మృతి



**లక్షెట్టిపేట, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**
అంగడిబజార్‌కు చెందిన నౌసర్ అలీ(42) వ్యక్తి ప్రమాదవశాత్తు నిద్రలో మంచంపై నుండి పడి మృతి చెందినట్లు అదనపు ఎస్సై రామయ్య తెలిపారు. మృతుడు రాత్రి కుటుంబసభ్యులతో కలిసి రాత్రి భోజనం చేసి పడుకున్నాడని, ఉదయం లేచి చూసేసరికి మంచం పై నుండి కింద పడడంతో గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించగా పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడు మృతుడు లావుగా ఉండటంతో ప్రమాదవశాత్తు మంచంపై నుండి పడి తల బాగంలో గాయమైనట్లు గుర్తించారు. మృతుడి భార్య నుర్జాన్ పిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఏసుక్రీస్తు మరణమే గుడ్ ఫ్రైడే

**కాసిపేట, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**
ప్రపంచంలో ప్రజలు చేస్తున్న పాపాలను మోసిన యేసుక్రీస్తు మరణమే గుడ్ ఫ్రైడే అని కల్వరి మినిస్ట్రీస్ చర్చ్ సిస్టర్ షారోన్ అన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా మండలంలోని కల్వరీ మినిస్ట్రీస్ చర్చిలో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో సిస్టర్ షారోన్ ప్రసంగించారు. యేసుక్రీస్తు పాపుల రక్షకుడని ఆయనను నమ్మిన వారు నిత్యజీవితం పొందుతారన్నారు.

# వక్ఫ్ చట్ట సవరణ బిల్లును కేంద్రం వెనక్కి తీసుకోవాలి

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**
వక్ఫ్ చట్ట సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాల్సిందేనని ముస్లింలు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆదేశాల మేరకు ముస్లింలు పట్టణంలోని జామ మస్జిద్ నుండి అంబేద్కర్ చౌక్ వరకు నల్ల రిబ్బన్లు ధరించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మస్జిద్ ఇమామ్‌లు మౌలానా అయజ్ అష్రఫీ, హఫీజ్ తహేర్ హష్మీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగానికి విరుద్ధంగా బిల్లు సవరణ చేసిందన్నారు. వక్ఫ్ చట్ట సవరణ ద్వారా కేంద్ర వక్ఫ్ కౌన్సిల్, రాష్ట్ర వక్ఫ్ సంస్థల స్వయంప్రత్తిని దెబ్బతీస్తుందని అభిప్రాయ పడ్డారు. ఇది ఒకరి మత హక్కులో జోక్యం చేసుకోవడం అవుతుందని, ఇది వక్ఫ్ ఆస్తులను అపహరించే కుట్రలో భాగమేనని అన్నారు. రాజ్యాంగానికి విరుద్ధంగా ఉన్న వక్ఫ్ చట్ట సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే వెన క్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నాయకులు ఫయాజ్, అబ్దుల్లా, అమన్, ఉబెద్ బీన్ యాహియ (తరిక్), అబ్దుల్ రహమాన్, రాఫిక్ అహ్మద్ , జావిద్ గులాం, ఆబ్బు, ఎండీ సలీం, సాజిద్ , ఎండీ అహ్మద్, తాజ్, ఇమ్రాన్, ఇమ్రాన్ హష్మీ, ఆసిఫ్, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

**ర్యాలీకి పలువురు సంఘీభావం...**
వక్ఫ్ సవరణ బిల్లు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ముస్లింల ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ, నిరసన కార్యక్రమానికి కాం గ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు, మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గౌడ్, మాజీ ఏఎంసి చైర్మన్ మల్లేష్ , బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు భూక్య




రాజుక, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ విరు ద్ధమని వారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బిల్లు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# అవకాశాలను అందిపుచ్చుకోవాలి




**ఆసిఫాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**
రోజు రోజుకు మారుతున్న సాంకేతికతను విద్యార్థులు అందిపుచ్చుకో వాలని డీఎస్ఓ కటుకం మధుకర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో అటల్ టింకరింగ్ ల్యాబ్ ఆధ్వర్యంలో 5 రోజుల పాటు నిర్వహించే సామాజిక అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని 7 పాఠశాలల నుండి 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్ఓ మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ అండ్ టెక్నాలజీ లో ముందుకు వెళ్ళాలని, మన చుట్టూ ఉన్న సమస్యలని గుర్తించి పరిష్కార మార్గా లు అన్వేశించాలని, దీనికి ప్రతి ఒక్కరూ టీం వర్క్ చేయాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారి రాథోడ్ సుభాష్ మాట్లాడుతూ శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాల లో సమ్మర్ క్యాంప్‌కు ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాల విద్యార్థులను ఆహ్వానించడం ద్వారా సామాజిక అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు చిలువేరు వెంకటేశ్వర్, పాఠశాల కార్యదర్శి వేణుగోపాల్, నాగుల శ్రీనివాస్ , భోగ మధుకర్, జంజిరాల శ్రీనివాస్, ఇరుకుల్ల శ్రీనాథ్, కట్కూరి స్వాతి,మెంటర్ సాయికృష్ణ, పోలేపల్లి రాజశేఖర్, ట్రస్మ జిల్లా అధ్యక్షుడు దేవభూషణం, రాధాకృష్ణ, ల్యాబ్ ఇంచార్జ్ శ్రీకాంత్, ప్రధానాచార్యులు గుండేటి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# మమ్మల్ని టచ్ చేస్తే ఊరుకోం

- అఘోరి, వర్షిణి ఆత్మార్పణం..!
- పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుంటాం
- ఇక తెలుగు రాష్ట్రాల్లో అడుగుపెట్టం
- జీవితాంతం కేదార్నాథ్ నేలోనే ఉంటాం
- మమ్మల్ని ఎందుకు ట్రోలింగ్ చేస్తున్నారు
- అరెస్టు వార్తలపై స్పందించిన అఘోరీ, వర్షిణి





**మంచిర్యాల, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**
అరెస్ట్ వార్తల పై అఘోరీ, వర్షిణి స్పందించారు. తమ జోలికి ఎవరు రావొద్దని, తమను టచ్ చేయాలని ప్రయత్నిస్తే ఆత్మహత్య చేసుకుంటామని చెప్పారు. 'మేం కేదార్నాథ్ వెళ్లిపోతున్నాం. జీవితాంతం అక్కడే ఉంటాం. ఇక తెలుగు రాష్ట్రాల్లో అడుగుపెట్టం' అని తెలిపారు. అంతేకాదు దేశంలో వేరే సమస్యలు లేవా? అంతా తమపై పడ్డారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం అఘోరీ, వర్షిణి సంచలన వీడియో విడుదల చేశారు. ఆ వీడియోలో మా ట్లాడుతూ.. 'మా గురించి ఎందుకు ట్రోలింగ్ చేస్తున్నారు. మా బతుకేదో మేము బతుకు తున్నాం. ఉత్తరాఖండ్ వెళ్లిపోతున్నాం. మా గురించి తప్ప వేరే విషయాలు దొరకట్లేదా. మీడియా మా వెంట ఎందుకు పడుతోంది. మా జోలికొస్తే పెట్రోల్ పోసుకుని మరణిస్తాం. కారుతో సహా సచ్చిపోతాం. రెండు ప్రాణాలు పోవడానికి మాపై ట్రోలింగ్ చేస్తున్నవారు, కేసులు పెడుతున్నవారు, విమర్శిస్తున్నవారు కారణం. ఆసత్య ప్రచారం ఆపండి. మమ్మల్ని ఎందుకు వెంటాడి వేధిస్తున్నారు. మీడియాలోనూ మా గురించి తప్పుగా ప్రచారం చేస్తే ప్రాణాలు వొదిలేస్తాం. మేము చెబుతున్నది. 100 శాతం నిజం' అని చెప్పారు. ఇక అఘోరీ మొదటిపెళ్లి గురించి మాట్లాడిన వర్షిణి.. అదంతా ఫేక్ అని కొట్టిపారేసింది. ఆధారాలు లేకుండా వచ్చి మొదటి భార్యను అని చెబితే ఎలా నమ్ముతున్నారని ప్రశ్నించిం ది. అఘోరీకి నేనే మొదటి భార్యను. ఇంకెవరూ లేరు. మేము ఇద్దరం కలిసి సంతోషంగా ఉంటాం. దయచేసి మా దగ్గరకు ఎవరూ రావొద్దని కోరింది. ఇక తనను బలి చేయబో తున్నారంటూ జరుగున్న ప్రచారం అంతా అబద్ధమని చెప్పింది. ఇక అఘోరీ పేరు మీద డబ్బులు వేసిన వ్యక్తి కేసు పెడితేనే చెల్లుతుందని. ఎవరో పెడితే ఎందుకు కేసు అవుతుందని ప్రశ్నించింది. మరోవైపు జోగినిలు కూడా అఘోరీపై మండి పడుతున్నారు. యోని పూజలు చేసి డబ్బులు వసూల్ చేసిందని, వ్యాపారులను కూడా నమ్మించి ముంచేసిందని ఆరోపిస్తున్నారు.




## సోషల్ మీడియాలో
# యువతిని వేధించిన వ్యక్తి అరెస్ట్

**బోథ్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**
సోషల్ మీడియా ద్వారా బోథ్ పట్టణానికి చెందిన ఒక అమ్మాయిని వేధించిన కేసులో నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కందుకూర్తి గ్రామానికి చెందిన అలీమ్‌బేగ్ అనే వ్యక్తిని శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని బోథ్ ఎస్.ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. నిందితునిపై నిజామాబాద్ జిల్లా రెంజల్ పోలీస్ స్టేషన్‌లో ఇదివరకే నాలుగు కేసులు, రౌడీ షీట్ ఉన్నాయని, అలాగే డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో మోటర్ సైకిల్ దొంగతనం కేసు సైతం ఉందని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా అసభ్యకర పోస్టులు పెట్టిన, వేధించిన, తప్పుడు సమాచారాలు పెట్టిన అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## వృద్ధురాలిని అనాధాశ్రమంలో
# చేర్పించిన పోలీసులు




**మంచిర్యాల, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మతిస్థిమితం సరిగా లేని వృద్ధురాలిని పోలీసులు గుర్తించి కల్వరి యువశక్తి అనాధాశ్రమంలో బ్లూ కోల్ట్ సిబ్బంది శుక్రవారం చేర్పించారు. జాఫర్ నగర్ ఏరియాలో సాయిబాబా ఆలయం వద్ద కొన్ని రోజులుగా ఉంటున్న వృద్ధురాలిని సిపి కార్యాలయం సూపర్డెంట్ సంధ్య గమనించారు. ఎస్సై కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది చేర్పించారు.

# నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ సిబ్బంది

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**
హైదరాబాద్ నుంచి కాగజ్‌నగర్ వైపు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న వ్యక్తి తన ల్యాప్ టాప్ బ్యాగును మర్చిపోయి దిగిపోయాడు. బ్యాగ్ మిస్ అయిన విషయాన్ని వెంటనే డిపోకు సమాచారం ఇచ్చాడు. ట్రాఫిక్ ఇంచార్జ్ భారతి, కానిస్టేబుల్ విజయలక్ష్మి డ్రైవర్ సహకారంతో బస్సులో పరిశీలించారు. లాప్టాప్ బ్యాగును గుర్తించి శుక్రవారం ప్రయాణికుడు అజయ్ కుమార్‌కు అందజేశారు.







# భూ భారతితో రైతుల కష్టాలు తీరుస్తాం

- గిరిజన ప్రాంతాల్లో భూ సమస్యల పరిష్కారానికి కమిటీ
- 15 రోజుల్లో గ్రామాలకు రెవెన్యూ అధికారులు
- దొరగారి ధరణితో పాతాళానికి రైతులు ■ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే చెప్పారు
- మేం ఏం చేసినా ప్రతిపక్షాలు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయి
- ఇప్పటికైనా మారకుంటే లోక్‌సభ ఫలితాలే పునరావృతమవుతాయి
- భూ భారతి అవగాహన సదస్సులో రెవెన్యు శాఖ మంత్రి పొంగులేటి



(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

కళ్లుండి చూడలేని ప్రతిపక్షాలు పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నాయి. అసెంబ్లీలో ఈ చట్టం ఆమోదం కోసం పెట్టినప్పుడు ఇంగిత జ్ఞానం కూడా లేకుండా అడ్డుకునే ప్రయత్నం చేశాయి. రైతునని చెప్పుకునే నాయకుడు తెచ్చిన చట్టం ద్వారా ప్రజలు ఎంత గోస పడ్డారో ఇంకా వారికి అర్థం కావడం లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన ధరణి చట్టంతో రైతులు అనేక కష్టాలు అనుభవించారని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. రైతుల కష్టాలు తీర్చేందుకే ధరణి స్థానంలో భూభారతి చట్టాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూభారతి చట్టం అమలులో భాగంగా ఆదిలాబాద్ జిల్లా భోరజ్ మండలం పూసాయి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సుకు పొంగులేటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'నాడు దొరవారు చేసిన ధరణి చట్టం పేద ప్రజలను, రైతులను పాతాళానికి తొక్కింది. ఇప్పుడు మేం తెస్తున్న భూభారతి చట్టం రైతుకు, భూమికి మధ్య ఉండే బంధాన్ని బలోపేతం చేస్తుంది. గ్రామాలు, గూడేలు, తండాల్లో ఉండే పేదలకు భరోసా, వారి భూములకు భద్రత ఉండేలా ఈ చట్టం తీసుకొస్తున్నాం' అని వివరించారు.

మరో పక్షం రోజుల్లో గ్రామాలకు రెవెన్యూ అధికారులు రాబోతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గతంలో తన సొంత భూమి మరొకరి పేరుతో నమోదైతే ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి ఉండేదని, కాని తాము తెచ్చిన భూభారతి చట్టం ప్రకారం అధికారులు ఎవరైనా తప్పు చేస్తే పై అధికారికి దరఖాస్తు చేసుకునేలా అవకాశం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామాల్లో భూ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 10,954 గ్రామ పాలన ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం పదేళ్లుగా రైతులు అధికారుల చుట్టూ చెప్పులరిగేలా తిరిగారని, ఇప్పుడు ఆ అవసరం లేదన్నారు. పెండింగులో ఉన్న 9.24 లక్షల సాదాబైనామా దరఖాస్తుల్లో సక్రమంగా ఉన్న వాటిని వెంటనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. కాస్తులో ఉన్న వారికే పాస్ బుక్ ఇస్తామని స్పష్టం చేశారు. ధరణితో లక్షల మంది రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, భూములు కోల్పోయి చాలా మంది ఆత్మహత్యలు సైతం చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుందనే గత ప్రభుత్వం ఏనాడు కూడా రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ధరణిని బంగాళా ఖాతంలో కలిపేస్తామని ఇచ్చిన హామీని ప్రజలు విశ్వసించి కాంగ్రెస్‌కు అధికారం అప్పగించారని పేర్కొన్నారు. డాక్యుమెంట్లు లేని ఆబాదీ ఇల్లు అని పిలుచుకునే నివాస గృహాలకు డాక్యుమెంట్లు ఇచ్చే దిశగా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. భూ భారతి సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నంబరును త్వరలో ప్రజలకు తెలియజేస్తామన్నారు. గిరిజనులు, గిరిజనేతరులు ఉండే ప్రాంతాల్లో భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఒక కమిటీని నియమిస్తామని మంత్రి పేర్కొన్నారు. గ్రామాలకే రెవెన్యూ అధికారులు వచ్చి సమస్యలను పరిష్కరిస్తారని భరోసా కల్పించారు. పార్ట్ బీలో ఉన్న ఏడు లక్షల ఎకరాల పేదవారి భూములకు పరిష్కారం దొరుకుతుందని పేర్కొన్నారు. భూభారతి చట్టం అమలులో ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. చట్టానికి వంద రోజుల్లో విధి విధానాలు రూపొందించుకొని అమలు చేస్తామన్నారు. కలెక్టర్లు రోజుకు రెండు మండలాల్లో పర్యటించాలన్నారు. ఇందిరమ్మ.. స్కీమ్ ద్వారా అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు.

**పింక్ చొక్కాల కష్టాలూ తీరుస్తాం..**

ప్రతిపక్షాలు పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పనులను 15 నెలల్లోనే కాంగ్రెస్ చేసిందన్న అక్కసుతోనే ప్రతి పనికి అడ్డంకులు సృష్టిస్తున్నాయని మంత్రి పొంగ విమర్శించారు. 'వాళ్లు మమ్మల్ని తిట్టినా, ఆడిపోసుకున్నా సరే..





పింక్ చొక్కాలు వేసుకున్నవారి భూ సమస్యలను కూడా భూ భారతి ద్వారా పరిష్కరిస్తాం. నేను అసెంబ్లీలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే నా దగ్గరకు వచ్చి ధరణి పోర్టల్ వల్ల తమ పాసు పుస్తకాల్లో తప్పులు వచ్చాయని తెలిపారు. దేశానికి భూభారతి చట్టం రోల్‌మోడల్ కాబోతోంది. పింక్ చొక్కాలు వేసుకున్న వారు గతంలో పేదలకు చెందిన లక్షలాది ఎకరాల భూమిని కొల్లగొట్టారు. ఆ భూములన్నింటిని తిరిగి పేదలకు పంచాలనేది మా ఉద్దేశం. అసైన్డ్ భూములపై కూడా రైతులకు హక్కులు కల్పిస్తాం. కోర్టుల్లో లేని ప్రతి భూ సమస్యకు భూభారతి ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుంది' అని తెలిపారు.

**మంచిని మంచి అని చెప్పకపోయినా.. చెడుగా చిత్రీకరించొద్దు..**

మా ప్రభుత్వానికి మంచి మార్కులు వస్తాయనే అక్కసుతోనే మేం ఏం చేసినా అడ్డుకునే ధోరణితో ప్రతిపక్షాలు ముందుకెళుతున్నాయని పొంగులేటి విమర్శించారు. 'కళ్లుండి చూడలేని ప్రతిపక్షాలు పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నాయి. అసెంబ్లీలో ఈ చట్టం ఆమోదం కోసం పెట్టినప్పుడు ఇంగిత జ్ఞానం కూడా లేకుండా అడ్డుకునే ప్రయత్నం చేశాయి. రైతునని చెప్పుకునే నాయకుడు తెచ్చిన చట్టం ద్వారా ప్రజలు ఎంత గోస పడ్డారో ఇంకా వారికి అర్థం కావడం లేదు. మంచిని మంచి అని చెప్పకపోయినా చెడుగా చిత్రీకరించే ప్రయత్నం చేయవద్దన్నారు. ఇప్పుడు కూడా బీఆర్ఎస్ తన విధానం మార్చుకోకపోతే పార్లమెంటు ఎన్నికల ఫలితాలే పునరావృతమవుతాయి'అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జీ మంత్రి సీతక్క, ఆర్థిక ప్రణాళిక శాఖ అధికారి రాం కిషన్, సర్వేలాండ్ జ్యోతి బుద్ధ ప్రకాశ్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎంపీ జి. నగేష్, ఎమ్మెల్సీ దండే విఠల్, శాసన సభ్యులు పాయల్ శంకర్, ఎమ్మెల్యే బొజ్జు, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్

వివిధ పత్రికలు, టీవీ చానళ్లలో పనిచేస్తున్న పేద, మధ్య తరగతి జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆదిలాబాద్ ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల శంకర్ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. బోథ్ మండలంలోని పూసాయి గ్రామంలో భూభారతి చట్టం పై నిర్వహించిన అవగాహన సదస్సుకు హాజరై ఆయన మాట్లాడారు. అనేక మంది పేదలకు ఇళ్ల స్థలాలు లేవని, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చే మీడియా మిత్రులకు సైతం ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆయన మంత్రికి విజ్ఞప్తి చేశారు.



ప్రభుత్వం అమలు చేస్తున్న రుణమాఫీ రైతు భరోసా పూర్తిస్థాయిలో అమలు కాలేదని, వాటిని రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలనీ కోరారు. జొన్న పంటను మద్దతు ధరతో కొనుగోలు చేసేందుకు కేంద్రాలు ఏర్పాటు చేసిన, కొనుగోళ్ళకి ఆంక్షలు విధించడంతో రైతులు విక్రయించుకోలేని పరిస్థితి ఏర్పడిందనీ, వెంటనే పరిమితిని పెంచితే రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. స్పందించిన మంత్రి పొంగులేటి పేదలతో పాటు మీడియా మిత్రులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ధరణి చట్టం శాపంగా మారింది

### ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన ధరణితో గ్రామాల్లోని పచ్చని కుటుంబాలు, అన్నాదమ్ముళ్ళ మధ్య చిచ్చు పెట్టించి వారి మధ్య విభేదాలను సృష్టించారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల మేలు కోసం భూ భారతిని తెచ్చారన్నారు. రైతు బిడ్డకు మాత్రమే రైతుల కష్టాలు, భూమితో రైతుకు ఉన్న అనుబంధం తెలుస్తుందని, భూ భారతి అమలుతో రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతులకు మేలు జరుగుతుందని, భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని భూమికి సంబంధించిన సమస్త సమాచారం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూముల అమ్మకాలు, కొనుగోలు సులభంగా జరుగుతాయన్నారు.







# చెడు కొలెస్ట్రాల్ తగ్గించుకోండిలా..!

(ప్రభాత సమాచారం, హెల్త్ డెస్క్)

**మనం తీసుకునే ఆహారాల వల్లే శరీరంలో మంచి, చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుంటాయి. మంచి కొవ్వు ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు అందుతాయని.. చెడు కొలెస్ట్రాల్ వల్ల అర్థరైటిస్, గుండె జబ్బుల ముప్పు పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే ఆరోగ్యంగా ఉండాలంటే దీనిని తగ్గించుకోవాలని సూచిస్తున్నారు. ఇందుకోసం ఈ ఆహార పదార్థాలను రోజూవారీ ఆహారంలో చేర్చుకోవాలని సలహా ఇస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.**





» ఓట్స్, చిరుధాన్యాలు, నట్స్, బార్లీని ఆహారంలో చేర్చుకొంటే చెడు కొలెస్ట్రాల్ సమస్య దరి చేరదని నిపుణులు చెబుతున్నారు. వీటిలో ఉండే బెటా గ్లూకాన్ శరీరంలో పేరుకొన్న చెడు కొలెస్ట్రాల్‌ను పోగొడుతుందని వెల్లడిస్తున్నారు. ఉదయం అల్పాహారంగా ఓట్స్‌తో చేసే పదార్థాలను పండ్ల ముక్కలతో కలిపి తీసుకొంటే మంచిదని సూచిస్తున్నారు. అలాగే ప్రొటీన్లు, పీచు పుష్కలంగా ఉండే బీన్స్, బఠాణీలు, రాజ్మాతో చేసే వంటకాలు రక్తపోటును అదుపులో ఉంచుతాయని వివరిస్తున్నారు. హృద్రోగానికి కారణమయ్యే కొలెస్ట్రాల్‌గా మారే చెడు కొవ్వును తగ్గిస్తాయని అంటున్నారు. ఇంకా పీచు, ఖనిజలవణాలు పుష్కలంగా ఉండే గింజ ధాన్యాలు, శనగలు, బాదం, వేరుశనగ, అక్రోట్లు రోజూ ఆహారంలో ఉండేలా జాగ్రత్తపడాలని తెలిపారు. వీటితో శరీరానికి మంచి కొలెస్ట్రాల్ అందుతుందని పేర్కొన్నారు.

**పండ్లు :** యాపిల్, ద్రాక్ష, స్ట్రాబెర్రీలతోపాటు అవకాడో, నారింజ, బత్తాయి వంటి సిట్రస్ పండ్లలో మెండుగా ఉండే పెక్టిన్.. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుందని తెలిపారు. ఇంకా సోయా పాలను అల్పాహారంతో కలిపి తీసుకొంటే ఈ సమస్యకు దూరంగా ఉండొచ్చని వెల్లడిస్తున్నారు. బ్లూబెర్రీస్, అరటి, స్ట్రాబెర్రీస్‌లోని యాంటీ ఆక్సిడెంట్స్ శరీరంలోని కొవ్వును పెరగకుండా సమన్వయం చేస్తాయని వివరిస్తున్నారు. ఇందులో పీచుతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ



ఇన్‌ఫ్లమెటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయని.. ఇవి రక్తసరఫరాను మెరుగ్గా ఉంచుతాయని చెబుతున్నారు. ఫలితంగా కొలెస్ట్రాల్ పేరుకోకుండా కాపాడి హృద్రోగాలు, బ్రెయిన్ స్ట్రోక్స్ రాకుండా పరిరక్షిస్తాయని వెల్లడిస్తున్నారు.

**చేపలు :** చేపల్లో పుష్కలంగా ఉండే ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ రక్తంలో గడ్డలు ఏర్పడకుండా చేయడమే కాకుండా కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయని తెలిపారు. అందుకే వారానికి కనీసం రెండు లేదా మూడుసార్లు చేపలు తినాలని సూచిస్తున్నారు. ఇంకా కనోలా నూనె, అవిసెగింజలు, వాల్‌నట్స్ వంటివీ చెడు కొలెస్ట్రాల్‌ను దరిచేరనివ్వని అంటున్నారు. దీంతో పాటు వంటల్లో వెజిటబుల్ ఆయిల్స్ వినియోగం మంచిదని వివరిస్తున్నారు.



**వెల్లుల్లి :**



» ఇందులో ఉండే అల్లిసిన్ అనే రసాయనం చెడు కొలెస్ట్రాల్‌ను పెరగకుండా నియంత్రిస్తుందని అంటున్నారు. ఇంకా శరీరంలో అనవసరంగా పేరుకుపోయే కొవ్వును ఇది కరిస్తుందని.. ఫలితంగా హృద్రోగాలకూ దూరంగా ఉండొచ్చని చెబుతున్నారు. రోజూ పరగడుపున రెండు వెల్లుల్లి రెబ్బలను నమిలి మింగితే ఎన్నో ప్రయోజనాలు అందుతాయని వెల్లడిస్తున్నారు.

» "తాజా పండ్లు, కూరగాయలు, ఓట్స్ లో పీచు అధికంగా ఉంటుంది. ఇవి ఆహారం ద్వారా వెళ్లే కొవ్వు శరీరంలోకి చేరి పేరుకు పోకుండా ఉంటుంది. సోయాలో ఉండే గుణాలు చెడు కొలెస్ట్రాల్ను తగ్గిస్తాయి. పప్పులు, చిక్కుళ్లు తీసుకోవడం ద్వారా నీటిలో కరిగే పీచును ఎక్కువగా పొందవచ్చు. ఇది రక్తంలో కొవ్వును బయటకు తీసుకువచ్చేలా చేస్తుంది."

– డాక్టర్ మధులిక ఆరుట్ల,
పోషకాహార నిపుణులు

---

# చదువు భారం కాదు–భవిష్యత్తుకు భరోసా



**జి. అజయ్ కుమార్**

**భవిష్యత్తును ఉన్నంతగా మార్చే చదువును నేడు భారంగా, ఒత్తిడిగా భావిస్తున్న నేటి తరం..**
**క్రమశిక్షణతో నేర్చుకోవాల్సిన విద్య నేడు విద్యార్థులు శిక్షగా భావిస్తున్న తరుణం..**
**అంచనాలు అందుకోలేక అనుకున్నది సాధించలేక తీవ్ర ఒత్తిడిలో నేటి విద్యాలోకం..**
**పేదవాడు అయినా, ధనికుడు అయినా తమ పిల్లలకు ఇవ్వాల్సిన సంపద మంచి చదువు..**
**చదువంటే పుస్తకాలు, మార్కులు, ఉద్యోగాలు మాత్రమే కాదు నిన్నునువ్వు సంస్కరించుకునే సాధనం..**
**నీ మీద నీకు నమ్మకాన్ని కలిగించే ఆయుధం, విలువలను నేర్చుకునే అస్త్రం..**
**సమాజంలో నిన్నునువ్వు ఉన్నంతగా తీర్చిదిద్దుకోవడానికి వున్న అవకాశం..**
**నిన్ను ఆత్మస్థైర్యంతో బకేలా చేసే ఆయుధం**



చదువు అనేది వ్యక్తి జీవితాన్ని, వ్యక్తిత్వాన్ని మార్చే అత్యంత ప్రభావశీలమైన సాధనం. అయితే, సమకాలీన పరిస్థితుల్లో, విద్యార్థులు చదువును భారంగా భావిస్తున్నారు. అలా భావించడానికి అనేక కారణాలున్నాయి. మార్కుల పోటీ, ర్యాంకుల ఒత్తిడి, సామాజిక, కుటుంబ ఒత్తిళ్లు, ప్రస్తుత విద్యా విధానం వీటిలో కొన్ని. కానీ, చదువు అసలు ఉద్దేశం ఇది కాదు. చదువు ఉన్నతమైన భవిష్యత్తును నిర్మించే అత్యంత శక్తివంతమైన మార్గం. నిన్ను ఉన్నస్థితిని నుంచి ఉన్నత స్థితికి మార్చగలిగే ఒకే గొప్ప సాధనం.. పేదరికాన్ని, సమాజంలో అసమానతలను తగ్గించగలిగే ఆయుధం.. అలాంటి విద్య భారం కాకుండా ఉన్నతమైన భవిష్యత్తును నిర్మించే దిక్సూచి గా మారాలంటే వ్యవస్థలో కొన్ని మార్పులు రావాలి.

**చదువు విద్యార్థులకు భారం కావడానికి ప్రధాన కారణాలు:**

**అధిక ఒత్తిడి :** విద్యార్థులపై తల్లిదండ్రులు, సమాజం, స్కూళ్లు అధికంగా ఒత్తిడి పెడుతున్నారు. ప్రతిభను అభివృద్ధి చేయడానికి మద్దతు ఇవ్వాల్సిన వారు, మార్కులు, ర్యాంకుల కోసం విద్యార్థులపై విపరీతమైన ఒత్తిడిని పెంచుతున్నారు. ఇది విద్యార్థుల్లో చదువు పట్ల అనాసక్తిని భయాన్ని పెంచుతుంది.

**మార్కుల ఆధారిత వ్యవస్థ :** విద్యార్థుల ప్రతిభను కేవలం మార్కుల రూపంలో మాత్రమే కొలవడం వల్ల వారిలో సహజమైన ప్రతిభను నైపుణ్యాన్ని నేర్చును అవగాహన చేసుకునే అవకాశం తగ్గిపోతుంది.

**ప్రయోగాత్మకత లోపం :** మన విద్యా విధానం బోధనా పద్ధతులు ఇంకా పాత పద్ధతుల్లోనే ఉన్నాయి. విద్యార్థులు గ్రహించేందుకు, అర్థం చేసుకునేందుకు సులభంగా ఉండే విధంగా ప్రయోగాత్మక విద్యను అందించడంలో లోపం ఉంది. బట్టి చదువులు, విద్యార్థిని ఒత్తిడిలో నెడుతున్నాను , కాన్సెప్ట్ అర్థం కాక చదువంటే భయంగా మారే పరిస్థితి వచ్చింది

**ఆసక్తికి విరుద్ధంగా చదువు :** విద్యార్థుల వ్యక్తిగత అభిరుచులకు విరుద్ధంగా, కోర్సులను లేదా విద్యా విధానాన్ని ప్రేరేపించడం, వారికి ఇష్టమైన కోర్సులలో కాకుండా తల్లిదండ్రుల ఇష్టాలను పిల్లలపై రుద్దడం వల్ల తెలియకుండానే విద్యార్థులు ఒత్తిడికిలోనై చదువులో రాణించలేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.

**సమతుల్యత లేని విద్య :** విద్య అంటే కేవలం పుస్తకాల పరిధిలోనే కాదు, ఇది జీవిత నైపుణ్యాలను, మానసిక స్థైర్యాన్ని, సామాజిక అవగాహనను కూడా అందించాలి. కానీ మన వ్యవస్థలో దీనికి తగిన ప్రాముఖ్యత ఇవ్వడం లేదు.

**చదువు భవిష్యత్తుకు దిక్సూచి:** ఆర్థిక స్థిరత్వం, గౌరవం మంచి విద్య వల్ల మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. చదువు పూర్తయిన తర్వాత స్థిరమైన ఆదాయం పొందే అవకాశం పెరుగుతుంది. సమాజంలో గౌరవం హోదా లభిస్తాయి.

**మానసిక స్థైర్యం, ఆత్మవిశ్వాసం :** చదువు ద్వారా విశ్లేషణాత్మక ఆలోచనా విధానం పెరుగుతుంది. సమస్యలను పరిష్కరించగలిగే నేర్పు పెరుగుతుంది. జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనే ధైర్యం వస్తుంది. అలాగే ఏదైనా సాధించగలమనే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.

**సమాజంలో మార్పు:** చదువు ద్వారా ప్రజల్లో సమానత్వం, అవగాహన, బాధ్యతలు పెరుగుతాయి. ఒక సమర్థమైన పౌరుడిగా ఎదగడానికి ఇది తోడ్పడుతుంది.

**స్వతంత్ర ఆలోచనా విధానం :** మంచి విద్య ద్వారా వ్యక్తి తన జీవితాన్ని స్వతంత్రంగా నిర్ణయించుకునే సామర్థ్యాన్ని పొందగలడు. భావ వ్యక్తీకరణ పెరుగుతుంది. మంచి ఏదో చెడు ఏదో నిర్ణయించుకునే పరిస్థితి ఏర్పడుతుంది.

**తరాల అభివృద్ధి :** ఒక మంచి విద్యతో ఎదిగిన వ్యక్తి తన కుటుంబాన్ని, సమాజాన్ని అభివృద్ధి చేసేందుకు తోడ్పడతాడు. తద్వారా సమాజంలో మెరుగైన జీవన ప్రమాణాలు విలువలు ఏర్పడతాయి. వారి వారసత్వం కూడా ఉన్నత విలువలతో సమాజాభివృద్ధికి తోడ్పడే అవకాశం ఉంది.

**చదువును భారం కాకుండా చేయడానికి కొన్ని మార్గాలు..**

**ప్రయోగాత్మక విద్య :** విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే ప్రాక్టికల్ లెర్నింగ్‌ను అందించాలి. పరిశోధనాత్మకంగా విద్యను రూపొందించడం వల్ల వారు ఇష్టంగా నేర్చుకుంటారు. వారికి సులభంగా అర్థమవుతుంది..

**మార్కుల కంటే నైపుణ్యాలకు ప్రాధాన్యత :** విద్యార్థులను ర్యాంకుల కోణంలో కాకుండా, వారి సామర్థ్యాలను అభివృద్ధి చేసే విధంగా ప్రోత్సహించాలి. వారిలోని సహజ నైపుణ్యాలను గుర్తించి అందులో ఎదిగేలా తోడ్పాటును అందించాలి.

ఆసక్తి కలిగించే బోధన : ప్రతి విద్యార్థిలోని ప్రత్యేకతను గుర్తించి, వారి అభిరుచులకు అనుగుణంగా విద్యను అందించాలి. వినూత్న పద్ధతిలో వారికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలి దాని వలన విద్యార్థులలో నేర్చుకోవాలనే ఆసక్తి మరింత పెరుగుతుంది.

**తల్లిదండ్రుల అవగాహన :** పిల్లలపై ఒత్తిడిని తగ్గించి, వారి అభిరుచులను ప్రోత్సహించేలా తల్లిదండ్రులు మారాలి. వారికి ఎందులో ఇష్టం ఉందో తెలుసుకొని ఆ దిశగా ప్రోత్సహించాలి. అంతే కానీ తమ ఇష్టాలను పిల్లలపై బలవంతంగా రుద్దడం చేయకూడదు అది చాలా ప్రమాదం.

**మౌలిక వసతుల పెంపు :** గ్రామీణ ప్రాంతాల్లో విద్యను అందుబాటులోకి తేవాలి. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు విద్యార్థులకు కావల్సిన వనరులను అందించాలి.

**కళలకు, క్రీడలకు ప్రాధాన్యత :** విద్యార్థులు చదువుతో పాటు కళల్లో, క్రీడల్లో నైపుణ్యాలను పెంపొందించుకునేలా అవకాశాలు ఇవ్వాలి.

చదువు జ్ఞానంతో పాటు గమ్యాన్ని చేర్చే మార్గం : చదువును విలాసవంతమైన వస్తువుగా మారకుండా నిత్యావసర వస్తువులా అందరికి అందుబాటులో వుండేలా చూడాలి అప్పుడే వ్యవస్థలో మార్పు వస్తుంది

**చదువుతోనే విలువు..**

నేడు చదువు కార్పొరేట్ కబంధ హస్తాలలో వ్యాపారంగా మారింది. ఎంతో మంది తల్లిదండ్రులు తమ పిల్లలను గొప్పగా చదివించాలని స్తోమతకు మించి అప్పులు చేసి మరి కార్పొరేట్ విద్యాలయాలలో చదివిస్తున్నారు. అది చాలా వరకు పిల్లలపై ఒత్తిడిని తల్లిదండ్రులపై అప్పులను పెంచుతుంది. చివరికి తల్లిదండ్రుల అంచనాలు అందుకోలేక పిల్లలు తీవ్రమైన నిర్ణయాలు తీసుకుని కన్నవారికి, ఆత్మీయులకు తీవ్రమైన శోకాన్ని మిగిలిస్తున్నారు. కాబట్టి ప్రభుత్వాలు వాటిపై దృష్టి పెట్టి సర్కారు బడులలో నాణ్యమైన విద్యను అందించి అలాగే కార్పొరేట్ విద్య కూడా మధ్య తరగతి వారికి అందుబాటులో ఉండేలా చూస్తే నాణ్యమైన, విలువలతో కూడిన చదువు అందరికి అందే అవకాశం ఉంటుంది. డబ్బు ఎలాగైనా సంపాదించవచ్చు. కానీ సమాజంలో గౌరవం, హోదా, విలువలు, సంస్కారం వంటివి మంచి నాణ్యమైన చదువుతోనే సాధ్యమవుతుంది అనేది అక్షర సత్యం.



**చదువు భారం కాదు..**

అది భవిష్యత్తును తీర్చిదిద్దే వరం. విద్యార్థులు ఆనందంగా నేర్చుకోవడానికి ఒక అనువైన పర్యావరణాన్ని కల్పించాలి. విద్యాపరంగా, మానసికంగా, సామాజికంగా అభివృద్ధి చెందే విధంగా విద్యా విధానాన్ని మార్చాలి. చదువును భయపడే అంశంగా కాకుండా, ఆసక్తిగా నేర్చుకునే అంశంగా మార్చినప్పుడు, అది నిజమైన అభివృద్ధికి దారి తీస్తుంది. విద్యార్థులు చదువును ఒత్తిడిగా కాకుండా, ఉన్నతమైన భవిష్యత్తును నిర్మించే ఆయుధంగా చూడాలి మార్కుల ఫలితాలు, ర్యాంకుల ఆధారంగా చదువును చూడకూడదు. పరీక్షల్లో ప్రతికూల ఫలితాలు వచ్చినా పిల్లలకు తల్లిదండ్రులు, సమాజం, విద్యాలయాలలు మద్దతుగా నిలవాలి. అప్పుడే వారిలో ఒత్తిడి తగ్గి సరైన దారిలో నడిచే అవకాశం ఎక్కువగా వుంటుంది.

**చదువుంటే సమస్యలను ఎదుర్కోగలిగే ధైర్యం, పరిస్థితులపై పోరాడే తెగువ, ప్రశ్నించే హక్కును నేర్పే సాధనం..**

**చదువు ఆప్షన్ కాదు.. అవసరం. భారం కాదు ఉన్నతమైన భవిష్యత్తుకు బాట..**

**తల్లిదండ్రులు పిల్లలకు ఇవ్వాల్సిన అసలైన సంపద విలువలతో కూడిన విద్య సంస్కారంతో కూడిన చదువు మాత్రమే అదే వారి పిల్లలను ఉన్నత శిఖరాల వైపు మళ్లిస్తుంది.**

# నెల రోజుల్లోనే ఓటీటీలోకి



అరుణ్ కుమార్ దర్శకత్వంలో చియాన్ విక్రమ్ హీరోగా నటించిన లేటెస్ట్ యాక్షన్ ఎంటర్ టైనర్ 'వీర ధీర శూరన్ పార్ట్ 2'. గతనెల 27న విడుదలైన ఈ చిత్రం బాక్స్ ఆఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. ఎస్.జే సూర్య, దుషారా విజయన్, సూరజ్ తదితరులు ఇందులో కీలక పాత్రలు పోషించారు. ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీ ప్రియులను అలరించేందుకు సిద్ధమైంది. ఏప్రిల్ 24నుంచి ప్రముఖ డిజిటల్ ప్లాట్ ఫార్మ్ అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ సదరు ఓటీటీ సంస్థ ఎక్స్ లో పోస్టర్ షేర్ చేసింది. ఇదిలా ఉంటే ఈ చిత్రం విడుదల రోజే ఓటీటీ హక్కులకు సంబంధించి న్యాయపరమైన చిక్కులను ఎదుర్కొంది. లీగల్ సమస్యల కారణంగా దేశవ్యాప్తంగా మల్టీ ప్లెక్సుల్లో ఫస్ట్ షోలు రద్దయ్యాయి. దీంతో సదరు థియేటర్ల యాజమాన్యం ప్రేక్షకులకు టికెట్ డబ్బులు తిరిగి పంపిస్తామంటూ సందేశాలు పంపించారు. ఆ తర్వాత నిర్మాతలు సమస్యను పరిష్కరించడంతో యదావిధిగా థియేటర్స్ లో సినిమా స్క్రీనింగ్ జరిగింది.





## నాజుకైన నడుము చూపిస్తూ..

బిగ్ బాస్‌తో ఫేమ్ సంపాదించుకున్న యాక్టర్ దివి సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుంది. ఎప్పటికప్పుడూ ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తుంటుంది. తాజాగా నాభి చూపిస్తూ.. నాజుకైనా నడుము ఫొటోలను షేర్ చేసింది. ప్రస్తుతం ఇవి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.యాక్టర్ దివి మోడల్‌గా రాణించింది. ఆ తర్వాత బిగ్ బాస్‌లోకి అవకాశం రావడంతో.. మంచి ఫేమ్ సంపాదించుకుంది. బిగ్ బాస్ తర్వాత పలు సినిమాల్లో కూడా కనిపించింది. దివి సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ.. ఎప్పటికప్పుడూ ఫొటోలను షేర్ చేస్తుంటుంది. తాజాగా నాభి చూపిస్తూ.. నాజుకైనా నడుము ఫొటోలను షేర్ చేయగా.. ఇవి నెట్టింట వైరల్ అవుతున్నాయి.



## స్టన్నింగ్ లుక్స్‌లో ప్రియాంక

బిగ్ బాస్ బ్యూటీ ప్రియాంక జైన్ సోషల్ మీడియాలో లేటెస్ట్ ఫొటో షూట్ తో అందాల రచ్చ చేస్తోంది. పర్పుల్ లెహంగాలో ప్రియాంక స్టన్నింగ్ లుక్స్ కుర్రాళ్లను ఫిదా చేస్తున్నాయి. ఈ ఫొటోలు మీరు చూసేయండి. బుల్లితెర బ్యూటీ ప్రియాంక తరచూ సోషల్ మీడియాలో లేటెస్ట్ ఫొటోలతో ఆకట్టుకుంటుంది. తాజాగా పర్పుల్ లెహంగాలో ప్రియాంక ఫోజులు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. తాజాగా పర్పుల్ లెహంగాలో ప్రియాంక ఫోజులు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. బిగ్ బాస్ సీజన్ 7లో టాప్ 5 కంటెస్టెంట్ గా ఫుల్ క్రేజ్ దక్కించుకున్న బ్యూటీ. ప్రస్తుతం టీవీ షోలు, ఈవెంట్లతో సందడి చేస్తూ అలరిస్తున్న ప్రియాంక 'మౌనరాగం' సీరియల్ తో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైన బ్యూటీ



# ఆదివాసులను అసెంబ్లీకి పంపడమే యాత్ర లక్ష్యం





**డిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.విశారదన్ మహారాజ్**

**ఆదిలాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**

ఆదివాసీలను అసెంబ్లీకి పంపడంతో పాటు వారికీ భూ పంపిణీ చేయించడమే మాభూమి పాదయాత్ర లక్ష్యమని బీసీ ఎస్సీ ఎస్టి జే ఏసీ కన్వీనర్ , డి ఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.విశారదన్ మహారాజ్ అన్నారు. గురువారం ఆయన ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోనీ కొమురం భీమ్ కాలని ఆదివాసీలు మా భూమి రథయాత్రకి ఘన స్వాగతం పలుకగా ఆయన వారినుద్దేశించి మాట్లాడారూ. ఆదివాసుల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. కొమరం భీమ్ కాలాని ఆదివాసులకు. ఇండ్ల పట్టాలు నీళ్లు కరెంటు విద్య వైద్యము రోడ్డు మౌలిక వసతులు కల్పించేందుకు మద్దతుగా ఉంటామని హామీ ఇచ్చారు. భూమికి ఆదివాసీలకు ఎంతో సంబంధం ఉందని ప్రకృతిని కాపాడుతూ భూమిని రక్షిస్తున్న మూల వాసులైన ఆదివాసులకు ఈరోజు గుంట భూమి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతకు ముందు ఆదివాసులు పెద్ద ఎత్తున డోలు తుడుం కాళీ కోమ్ పే వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. వారి సమస్యలపై విశారదన్ మహారాజ్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్, తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి వెట్టి మనోజ్, మహిళ అధ్యక్షురాలు గోడం రేణుకా, డివిజన్ అధ్యక్షురాలు సోయామ్ లలిత, జిల్లా ఉపాధ్యక్షురాలు ఇందిర, అత్రం గణపతి ముకుందరావు డిఎస్పి స్టేట్ సెక్రటరీ జిల్లా ఇంచార్జీ అన్నెల లక్ష్మణ్, జిల్లా అధ్యక్షులు అగ్గిమల్ల గణేష్, బహుజన ఉద్యమ నాయకుడు గద్దల శంకర్, తుడుం దెబ్బ జిల్లా మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దుబాయ్ నుంచి ప్రేమ్‌సాగర్
# మృతదేహం తరలింపు

- నేడు స్వదేశానికి రానున్నట్టు కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి
- రాత్రి వరకు స్వగ్రామానికి చేరుకునే అవకాశం
- యుఏఈ అధికారులతో మాట్లాడిన హోం మంత్రి అమిత్ షా

**నిర్మల్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**



దుబాయ్‌లో పాకిస్తానీ చేతిలో హత్యకు గురైన ఇద్దరు తెలంగాణ వాసుల మృ తదేహాలు శనివారం స్వదేశానికి రానున్నట్టు కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. ఈ మేరకు భారత ప్రభుత్వానికి యుఏఈ అధికారులు సమాచారమిచ్చినట్టు వివరించారు. హోం మంత్రి అమిత్ షా సూచన మేరకు మృతదేహాల తరలింపుకు విదేశాంగ శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకున్నారన్నారు. మృతదేహాల తరలింపు కోసం అధికారులతో మాట్లాడుతున్నట్టు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం దుబాయ్‌లో మృతి చెందిన వారి మృతదేహాలను త్వరగా స్వదేశానికి పంపాలని అక్కడి అధికారులతో మాట్లాడారు.

# రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

- రైతులను అన్ని విధాలా ఆదుకుంటాం
- పలు గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**జన్నారం, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**



రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఇంధనపల్లి, కిష్టాపూర్ దేవుని గూడా, కామన్‌పల్లి, కవ్వాల్, గ్రామాల్లో డిఆర్డిఏ ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినవరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. రైతులను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. రైతుల పండించిన పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అమ్మాలని,దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, పిఎసిఎస్ చైర్మన్ అల్లం రవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్ మేకల మాణిక్యం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం సతీష్, మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఇసాక్, తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి కాం గ్రెస్ పార్టీ నాయకులు గుర్రం మోహన్ రెడ్డి, రాజశేఖర్ అజ్మీర నందు నాయక్ అన్నం వెంకటరాజం, కంటెం శంకర్ ఏపీవో బుచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.



## ఆదిలాబాద్ జిల్లాలో
# ఆదిమానవుల పనిముట్లు
### కొంకన్నగుట్టపై ఆనవాళ్లు లభ్యం

**బోథ్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లాలోని అడవుల్లో ఆదిమానవులు నివసించారనడానికి తరచూగా అనేక ఆనవాళ్లు లభ్యమవు తుంటాయి. తాజాగా బోథ్ మండలంలోని దన్నూర్ (బి) గ్రామ సమీపంలోని కొంకన్న గుట్ట అటవీ ప్రాంతంలో ఆదిమానవుల పనిముట్లు లభ్యమయ్యాయి. శుక్రవారం బోథ్ ఎఫ్ఆర్ఓ ప్రణయ్ తన బృందంతో కలిసి అడవిని పరిశీలించే క్రమంలో అవి లభ్యమైనట్లుగా పేర్కొన్నారు. కొంకన్న గుట్ట మధ్య లో సూక్ష్మరాతి మొనదేలిన చాకు లాంటి రాళ్లు లభ్యమయ్యాయి. ఇలాంటివి అనేకంగా ఉన్నట్లు చెప్పారు. ముఖ్యంగా ఈ ప్రాం తంలో పొచ్చర జలపాతం చుట్టు పక్కల సైతం లక్షల ఏళ్లనాటి ఆదిమానవ సమాజం ఆనవాళ్లు నేటికీ భద్రంగా కనిపిస్తున్నాయని తెలిపారు. ఇటువంటి ఆనవాళ్లతో చరిత్ర పరిశోధకులు సమాచారం రాబట్టవచ్చున్నా రు. ఈ ప్రాంతంలోని ఆనవాళ్లు ఏ కాలానికి సంబంధించినవి అనే విషయం ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్ వాళ్లు చొరవ తీసుకొని పరిశోధన చేయాలని కోరారు.

విలేకరులు కావలెను

ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భిం ఆసిఫాబాద్ - నిర్మల్

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.

ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

## ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్‌లో
# ఉత్తమ స్థానంలో నిలిచిన పెంబి బ్లాక్

**నిర్మల్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**



ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా ఎంపికైన నిర్మల్ జిల్లా పెంబి బ్లాక్ జాతీయ స్థాయిలో 4వ ర్యాంక్, 3వ జోన్‌లో 2వ స్థానంలో నిలిచినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వ ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ (ఎబిపి) కింద పెంబి బ్లాక్ అక్టోబర్ నెల నుండి డిసెంబర్-2024 త్రైమాసికానికి మొత్తం 500 బ్లాక్ లలో ర్యాంకింగ్స్‌లో జాతీయ స్థాయిలో 4వ ర్యాంక్, 3వ జోన్ లో 2వ ర్యాంక్‌ను సాధించిందన్నారు. దీంతో పెంబి బ్లాక్ అభివృద్ధి కోసం 1కోటి రూపాయల అవార్డును కూడా సాధించిందన్నారు. ఇది ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. విద్య, వైద్యం, ఆరోగ్యం, పోషకాహారం, వ్యవసాయం, సామాజిక అభివృద్ధి, ప్రాథమిక మౌలిక సదుపాయాలు వంటి కీలక రంగాలతో సహా, 40 రంగాల పనితీరు సూచికల ఆధారంగా ఈ ర్యాంకింగ్‌లు సాధ్యమైనట్లు తెలిపారు. జూలై 2024లో నిర్వహించిన సంపూర్ణనాత్ అభియాన్, పనితీరును మెరుగుపరచడంలో కూడా ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమం కీలక పాత్ర పోషించిందన్నారు. అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, జిల్లా అధికారులు, పెంబి మండలం అధికారులు, ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమ ప్రతినిధి నవీన్‌ల కృషి, ప్రజల సహకారంతో అద్భుతమైన విజయం దక్కిందని కలెక్టర్ అభినందనలు తెలిపారు.

## నేడు జొన్న కొనుగోలు కేంద్రాన్ని
# ప్రారంభించనున్న మంత్రి సీతక్క

**ఆదిలాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ ఆదేశాల మేరకు నేటి నుంచి జొన్న కొనుగోళ్లు ప్రారంభం కానున్నాయి. ప్రభుత్వం మద్దతు ధర క్వింటాలుకు రూపాయలు 3371తో శనివారం ఆదిలాబాద్‌లో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గుడిహత్నూర్ ద్వారా ఉదయం 9:15 నిమిషాలకు జొన్న కొనుగోళ్లను ప్రారంభించనున్నట్లు జిల్లా మార్క్‌ఫెడ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, అనిల్ జాదవ్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మల్కా కొమురయ్యలు హాజరుకానున్నట్లు తెలిపారు. రైతులు జొన్న పంటను దళారులకు మద్దతు ధర కంటే తక్కువకు విక్రయించుకుని నష్టపోకుండా గ్రామాల వారిగా వ్యవసాయ అధికారుల ద్వారా తెలుపబడిన షెడ్యూల్ ప్రకారమే తమకు సంబంధించిన మార్కెట్ యార్డుకు తమ జొన్న పంటను ఎండలో ఆరబెట్టి, తేమ శాతం 14 కంటే తక్కువగా ఉండే విధంగా చూడాలని కోరారు. కొనుగోలు కేంద్రాలలో తీసుకువచ్చి విక్రయించుకున్నట్లయితే మద్దతు ధర 3371 రూపాయలు క్వింటాలకు పొందవచ్చున్నారు.